మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 10.04.2026 | సంపుటి : 01 | సంచిక : 94 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 10.04.2026 | Volume : 01 | Issue : 94 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006




## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

**శాంతియుత నిరసనలతో ఖండించాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**చిత్తూరు,ఏప్రిల్ 9 :** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వా టిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉం దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య మిగతా2లో...



## సామూహిక అత్యాచారం.. యువతి హత్య

**- ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన**

వర్ధన్నపేట,ఏప్రిల్ 9 : రాయపర్తి మండలంలో సామూహిక హత్యాచారం తీవ్ర కలకలం రేపింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై నలుగురు యువకులు హత్యాచారానికి మిగతా2లో...

## సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**- పోలీసులు కఠినంగా ఉంటే ఇలా జరిగేది కాదని వ్యాఖ్య**



2లో

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**ఖమ్మం,ఏప్రిల్ 9 :** కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మిగతా2లో...



## జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

- కేసీఆర్‌కు, జీవన్‌రెడ్డికి 40ఏండ్లకుపైగా స్నేహం : కేటీఆర్
- కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది : జీవన్‌రెడ్డి
- జగిత్యాలలో జీవన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ
- 13 లేదా 27న కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకునే అవకాశం



**జగిత్యాల,ఏప్రిల్ 9** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి సాదర స్వాగతం పలుకుతున్నట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డితో గురువారం జగిత్యాలలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. నాయకులు ఎల్.రమణ, కె.విద్యాసాగర్‌రావు, కొప్పుల ఈశ్వర్, కె.సంజయ్ కుమార్, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి వెళ్లిన కేటీఆర్ జీవన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పార్టీలోకి ఆహ్వానించారు. **జిల్లాలో ఘన స్వాగతం.. భారీ బైక్ ర్యాలీ** కేటీఆర్ జగిత్యాల రాకను పురస్కరించుకుని బీఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. జగిత్యాల శివారులో పార్టీ నాయకులు మిగతా2లో...



## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**భారీగా పోలింగ్ శాతం నమోదు**

**అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 9** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం మిగతా2లో...

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

- గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా..? ● పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి ● మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,ఏప్రిల్ 9 :మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, మిగతా2లో...



## సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

- జలపాతం వద్ద సెల్ఫీ దిగుతూ ముగ్గురు మృత్యువాత
- మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స

**అల్లూరి,ఏప్రిల్ 9 :** సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. మిగతా2లో...

## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

**- మంత్రి సీతక్క వ్యాఖ్యలు**



**మహబూబాబాద్,ఏప్రిల్ 9 :** తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

## పొంగులేటి కాదు.. పొంగులూటీ

- బాంబులు పేలుతాయన్న బాంబులేటి
- అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు
- క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం



2లో

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు

# జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి వందలాది బైకులతో భారీ ర్యాలీగా జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఇప్పటికే కేటీఆర్ ఆయనతో ఫోన్‌లో చర్చలు జరపగా, ప్రత్యక్షంగా భేటీ అయ్యి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్‌రెడ్డి మధ్య 40ఏండ్లకు పైగా స్నేహం ఉందన్నారు. 2014కు ముందు కూడా పార్టీలోకి ఆహ్వానించామని, ఇప్పుడు మరోసారి ఆహ్వానించామని తెలిపారు. రెండ్రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలుస్తానని జీవన్‌రెడ్డి చెప్పారని అన్నారు.

**27నెలలు క్షోభ : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి**

27నెలలుగా చాలా క్షోభ అనుభవించానని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ఇప్పుడు కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని, బీఆర్ఎస్‌తో పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడొచ్చని అన్నారు. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన కోసం కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో జీవన్‌రెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించగా, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఏప్రిల్ 13 లేదా 27 న కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# పొంగులేటి కాదు..పొంగులూటీ

**వనపర్తి,ఏప్రిల్ 9 :** పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరె డ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయటపెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్టక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు..

ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్టక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్టక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమి ని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ ప్రశ్నించారు.

# గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

- పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష



**హైదాబాద్,ఏప్రిల్ 9** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్,ఏప్రిల్ 9 :**గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. ఈగల్ టీం, పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో తరచూ డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్టులో మరోసారి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. గురువారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ. 4.6 కోట్ల విలువ చేసే 13.2 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి థాయ్ ఎయిర్ వేస్ ఫ్లైట్ లో వచ్చిన ప్రయాణికుడి బ్యాగ్ తనిఖీ చేయగా గాంజా లభ్యమైనట్లు తెలిపారు అధికారులు. అతడి నుంచి 13.2 కిలోల హైడ్రోఫోనిక్ గాంజా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అధికారులు.ప్రయాణికుడితో పాటు డ్రగ్స్ నెట్వర్క్ నిర్వహిస్తున్న మరో నిందితుడిని కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు. 2025-26 సంవత్సరంలో మొత్తం 160 కిలోల హైడ్రోఫోనిక్ గంజా స్వాధీనం చేసుకొని 30 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు.

# వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

- కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ



**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడువు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒ.ఎంలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

# వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎస్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

# సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,ఏప్రిల్ 9 :** సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ఫ్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు.. రాష్టాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది. సీఎంను అవమానించడ మంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు అన ఇప్రశ్నించింది. వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠిన ంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకో ర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

# సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

(మొదటి పేజీ తరువాయి)

అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూలగుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గరమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సామూహిక అత్యాచారం..యువతి హత్య

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడ్డారు. తమ కుమార్తె(21)పై బుధవారం రాత్రి రావూరు తండాకి చెందిన నలుగురు అత్యాచారం చేశారని యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ తర్వాత అత్యంత పాశవికంగా ఆమెను చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఉరి వేసి చంపేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. బాధితురాలు తీవ్ర రక్త స్రావంతో మృతిచెందిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వర్ధన్నపేటలో మార్చురీ ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిరలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

(మొదటి పేజీ తరువాయి)

కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్దిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# పిల్లల ఆరోగ్య రక్షణే --- పోషణ మాస లక్ష్యం

**● పి రేవతి అంగన్వాడి సూపర్వైజర్**



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 9:** ప్రభుత్వం పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించాలని, మరియు పిల్లలను ఆరోగ్యకరంగా ఉంచాలనే సంకల్పంతోనే ప్రతి సంవత్సరం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని,ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోపరుచుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ పి రేవతి కోరారు.హుజూర్నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీ లిఖిత గారి ఆదేశాల మేరకు ఈరోజు గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో మూడు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించినారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించినారు. ముఖ్యంగా ప్రసవించిన గంటలోపు ముర్రు పాలను త్రాగించడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంపొందించవచ్చునని, మరియు పాలిచ్చేటప్పుడు తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసినారు. పిల్లలలో మెదడు వికాసాన్ని పెంపొందించడం, పిల్లలు ఆరోగ్యకరంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార నియమాలను గురించి వివరించడం జరిగింది.పిల్లలలో పోషకాహార లోపాన్ని గుర్తించిన వారికి అంగన్వాడీల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించటంతో పాటు స్థానికంగా దొరికే ఆహారం గురించి కూడా అవగాహన కల్పించి సూచనలు సలహాలను ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, గర్భిణీలు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# నెమ్లి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు





**నస్రుల్లాబాద్ ఏప్రిల్ 9 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో నెమ్లి గ్రామంలోని మినీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సాయి భక్తుల పెద్ద సంఖ్యలో పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. పూజల అనంతరం పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం హారతి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంజపడుగు పంప్ హౌస్ లో మత్స్యకారులు చేపలు పట్టుకోకుండా అడ్డుకొని చేపలు చనిపోవడానికి కారణమైన ఇరిగేషన్ అధికారులు.



గుంజపడుగు గ్రామంలోని అన్నారం సరస్వతి పంప్ హౌస్ గ్రావిటీ కెనల్ మరమ్మతుల నిమిత్తం నీటిని వదులుతున్న ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులు నీటిని వదలడంతో నీటిమట్టం తగ్గి దాదాపు క్వింటాల్ చేపలు చనిపోయాని ఇంకా పూర్తిగా నీరు తగ్గి మత్స్యకారులకు చేపలు పట్టే అవకాశం కల్పించకుంటే దాదాపు రెండు మూడు టన్నుల చాప చనిపోయే అవకాశం ఉందని మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన గుంజపడుగు పంప్ హౌస్ లో ఉపాధి దొరుకుతుందని మరియు మత్స్యకారులకు ఉపాధి లభిస్తుంది అనే కారణంతో మా భూములను త్యాగం చేశామని గతంలో మెగా కంపెనీ వారు చేపలు పట్టిస్తుంటే జిల్లా మత్స్య అధికారితో చేపలు పట్టకుండా నోటీసులు ఇప్పించడం తోపాటు 30.12.2024 నా ఇరిగేషన్ ఈ ఈ మహాదేవపూర్ నుండి పర్మిషన్ తెచ్చుకున్నామని అప్పటి నుండి గుంజపడుగు పంపుహౌస్ ఇరిగేషన్ అధికారులు నిబంధనలు పెడుతూన్నా భరిస్తూ చేపలు పట్టుకున్నామని పంప్ హౌస్ రిపేర్ సమయంలో చేపలు పట్టుకోడానికి మీకే అవకాశం ఇస్తామని నమ్మించి చేపలు పట్టకుండా అడ్డుకొని తీరా పంపుహౌస్ లో నీటిని తీసే సమయంలో మాకు సగం చేపలు ఇస్తేనే చేపలు పట్టే అవకాశము ఇస్తాం అనే నిబంధనలు పెడితే ఆ నిబంధనకు ఒప్పుకొని చేపలు ఇచ్చిన వాటితో సంతృప్తి చెందకుండా చాపలు పట్టనివ్వమని ఈ చాపలు మాకు సంబంధించినవి అన్ని మాట్లాడుతూ ఈ రోజు చేపలు చనిపోవడానికి కారణం ఇరిగేషన్ అధికారులు అయ్యారని దీని ద్వారా మా ఆర్థిక పరిస్థితులు దెబ్బతిన్నాయని గతంలో పర్మిషన్ తీసుకున్నప్పటికీ మాకు చేపలు పెట్టకూడదు అనే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే మమ్మల్ని అడ్డుకుంటూ చేపల మృతికి కారణమైన అన్నారం సరస్వతి పంపు హౌస్ ఇరిగేషన్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని మత్స్యకారులు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, సాధుల సదానందం ,సాధుల ఓదెలు, ఉదరి శివ, నూనె చంద్రయ్య, సాదుల తిరుపతి, కందుల శంకర్, సాదుల శ్రీకాంత్, అనవేన సదానందం, దశరథం తదితరులు ఉన్నారు.

# దాతల సహకారంతో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 9** లయన్స్ క్లబ్ ఆప్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి గారి అధ్యక్షతన వీరాా పొనుగోడు పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, స్టేషనరీ సామగ్రి మరియు పెన్నులు క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ గారి ఆర్థిక సహకారం తో ఈరోజు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, కందిబండ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించడం లయన్స్ క్లబ్ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ గారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెవ్వ వెంకటరెడ్డిఉపాధ్యాయులు బసవ కోటేశ్వరరావు సందీప్ గారు ఉపాధ్యబృదం ,తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు రక్షణ చట్టం బలోపేతానికి కృషి చేయాలి

**● సూర్యాపేట జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దంరాజు కృష్ణ ప్రసాద్**



**మునగాల, ప్రజావాణి ,ఏప్రిల్ 9:**మునగాల మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మునగాల మండల అధ్యక్షుడు వసంత్ కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దంరాజు కృష్ణ ప్రసాద్, కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజి పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 అధ్యక్షుడు డాక్టర్ నవీన్ తేజ ఆదేశాల మేరకు మండల కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతుందని వారు తెలిపారు. మునగాల టౌన్ అధ్యక్షుడిగా వేట అశోక్, మండల ఉపాధ్యక్షుడిగా గడ్డం వినోద్, జనరల్ సెక్రెటరీ చిర్ర వివేక్, జాయింట్ సెక్రెటరీ చిర్ర ప్రవీణ్, ట్రెజరర్ మహేందర్ లను మండల నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దం రాజు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తున్న కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మండల కమిటీ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు అందరూ కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా మండల కమిటీకి పిలుపునిచ్చినారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజి మాట్లాడుతూ మునగాల నూతన మండల కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దం రాజు కృష్ణ ప్రసాద్, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజీలను మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాలతో సత్కరించి సన్మానం చేసినారు.

# రైతులు మొక్కజొన్న వరి ధాన్యం ఆరబెట్టడం కోసం రోడ్లపై పోయకూడదు ఎస్సై జక్కుల పరమేశ్వర్

**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని కొన్నిగ్రామాలలో రైతులు పంటలను ఆరబెట్టడానికి రోడ్లపై పోస్తున్నారు పోయడం వల్లఈ రోడ్లపై వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగడంతో పాటు, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ప్రత్యేకంగా రాత్రి సమయంలో మరియు అధిక వేగంతో ప్రయాణించే వాహనాలకు ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుంది. రోడ్లపై పంటలు వేయడం వల్ల వాహనాలు జారిపడే ప్రమాదం, ఉందని డ్రైవర్లు నియంత్రణ కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని.అందువల్ల రైతులు తమ పంటలను రోడ్లపై కాకుండా సురక్షితమైన ప్రదేశాలలో ఆరబెట్టాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.రోడ్లపై పంటలు ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.ఈ పరిస్థితులు ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉన్నందున,ప్రజల భద్రత కోసం అందరూ పోలీస్ శాఖకు సహకరించలని అన్నారు.

# నేడే జౌళి శాఖ ఆద్వర్యంలో చేనేతలకు రుణమాఫీ చెక్కుల పంపిణీ...

**● హాజరుకానున్న ఎంపీ ఎమ్మెల్యేలు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 10 ఏప్రిల్ 2026 తేదీన ఉదయం 10:30 గంటలకు రాయగిరి లింగ బసవలింగ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించ బడుతుంది. సమావేశంలో ఆయా నియోజకవర్గాల చేనేత కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న బీమా , నేతన్న భరోసా , మరియు రుణ మాఫీ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు ఆలేరు నియోజకవర్గం బీర్ల ఆయిలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించబడుతుంది. ఇట్టి కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం , భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ హాజర వుతున్నారు. కావున ఈ కార్యక్రమానికి చేనేత నాయకులు , కార్మికులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయ వలసిందిగా యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత , జౌళి శాఖ కోరనైనది.

# వడ్లు, మొక్కజొన్నలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు బీఆర్ఎస్ వినతి



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 9:**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని వడ్లు, మొక్కజొన్న పంటలకు వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఆలస్యమవుతున్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి నాచుపల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్,జిల్లా ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, 7వ వార్డు నెంబర్ లింగం ఎలమంద,4వ వార్డు నెంబర్ సోడెపొంగు ఈశ్వరి, బీఆర్ఎస్ నాయకులు ఎస్.కె.హుస్సేన్,మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం,మండలం యూత్ అధ్యక్షులు సోడెపొంగు ప్రశాంత్, టౌన్ అధ్యక్షుడు పగిడికత్తుల శ్రీకాంత్, మండల యూత్ సెక్రెటరీ ముప్పవరపు కిషోర్, రేపాకుల సూరయ్య, పగిడికత్తుల సిద్దు, బొనిగల భార్గవ్, జిల్లపల్లి గోపాలకృష్ణ, మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ కు ఘనంగా సన్మానం.



**నస్రుల్లాబాద్ ఏప్రిల్ 9 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో నెమ్లి గ్లోబల్ స్పార్క్ హై స్కూల్ లో మైలారం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మంగలి కార్తీక్ కు గోబల్ కరెస్పాండెంట్ బాల్రాజ్ గౌడ్ ఉపాధ్యాయుల బృందం అందరు కలిసి వారికి ఘన స్వాగతం చెప్పి పూల మాల వేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా క కరెస్పాండెంట్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసి సరిహద్దును విధులు నిర్వహించి. దేశ రక్షణ దైవంగా కుటుంబానికి వదిలేసి 17 సంవత్సరాలు వివిధ రాష్ట్రాల్లోనే ఆర్మీ జవానుగా పనిచేశారు. మా ఉపాధ్యాయుల బృందం మా విద్యార్థుల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాల్రాజ్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**● సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ**



**మునగాల, ప్రజావాణి ,ఏప్రిల్ 9:**మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో 2026బి 2027 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే ఉపాధి హామీ పనులకు సంబంధించిన అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు మేట్లకు తగు సూచనలు చేస్తూ ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే పని చేసే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జరిగే ఈ కార్యక్రమాన్ని జాబ్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులు ఈ ఆర్థిక సంవత్సరంలో 125 రోజులపాటు పని దినాలు ఉపయోగించుకునే అవకాశం ఉందని అలాగే దినసరి కూలి 307 చొప్పున పొందే అవకాశం ఉందని గ్రామస్తులకి వివరించారు.అలాగే పని కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధి దారుడికి అవసరమైన పని దినాలు కల్పిస్తామని ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల జాబితా సిద్ధం చేశామని రెండు మూడు రోజుల్లో పనులు మొదలు పెడతామని అన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క గ్రూపుకు ప్రాధాన్యత క్రమంలో పని కల్పిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ,ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య , వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ఉపాధి హామీ కూలీలు, మేట్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 9:** ఈరోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్య క్రమంలోసర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ గారు మరియు ఉప సర్పంచ్ సంజీవ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ గారు మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా అసురక్షిత లైంగిక ప్రక్రియల వలన ఈ వ్యాధి సోకుతుందని అన్నారు మరియు అసురక్షితమైన రక్తమార్పిడి వలన అదేవిధంగా ఒకరికి వాడిన సిరంజిలను మరొకరికి వాడటం వలన వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధికి సంబంధించిన పరీక్షలను ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వీరికి జిల్లా ఆసుపత్రిలో ఆర్ట్ట్రీట్మెంట్ కు సంబంధించిన మందులను ఉచితంగాఇవ్వడం జరుగుతుందన్నారు తదుపరి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్రమిత వ్యాధులకు సంబంధించిన చీజణ క్యాంపును నిర్వహించ టం జరిగింది. బీపీ షుగర్ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ అశోక్ సి హెచ్ ఓ నరసింహ సూపర్వైజర్స్ చీ.అంజయ్య గౌడ్,వెంకటరమణ సెక్రటరీ నాగేశ్వరరావు వెంకన్న నర్సిరెడ్డి ఏఎన్ఎం కవిత అంజలి అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుపల్లి గ్రామంలో గాలికుంటుటీకాలు



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో సర్పంచ్ మడికొండ ఇందిరా రాజు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరా రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోని వారి పశువులను రోగాల బారి నుండి రక్షించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ సిబ్బంది రమేష్ బాబు రవి సదానందం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన...

- పాల్గొన్న సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్.
- హాజరైన ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09ద:**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి గురువారం రోజు ఉదయం శంకుస్థాపన చేసిన సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ , ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ , పాలకవర్గ సభ్యులు. ఈ సందర్భంగా సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో 20 లక్షల సిసి రోడ్లు , నూతన మహిళా భవనం , ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు చేసిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్ , రామిడి కుమార్ రెడ్డి , దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్ , బింగి సంజయ్ కుమార్ , అంకర్ల శ్రీనివాస్ , బింగి లావణ్య రమేష్ , దొనకొండ శ్రీరాములు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్ , యాదాద్రి భువనగిరి జిల్లా అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి , ఆర్ అండ్ బి ఏ ఈ , గ్రామ కార్యదర్శి నజీర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ అవగాహన ర్యాలీ...

- జెండా ఊపి ప్రారంభించిన డిఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్.
- హాజరైన మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09:**తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహిస్తున్న హెల్త్ వీక్ డే--4 లో కార్యక్రమాలలో భాగంగా గురువారం రోజు హెచ్ఐవి , ఎయిడ్స్ అవగాహన , నివారణ కార్యక్రమాలు విజయవంతం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8:00 గంటలకు భువనగిరి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ జీజీహెచ్ హాస్పిటల్ నుండి జగదేవ్‌పూర్ చౌరస్తా వరకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగించే నినాదాలతో నిర్వహించబడం జరిగింది ఈ ర్యాలి అవగాహన కార్యక్రమాలలో 105 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. అవి లేబర్ అడ్డా వద్ద హై రిస్క్ గ్రూపులకు హెచ్ఐవి టెస్టింగ్ క్యాంప్ నిర్వహించగా 81 మంది పాల్గొన్నారు. భువనగిరి సబ్ జైల్‌లో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో 8 మంది ఖైదీలకు హెచ్ఐవి , సిఫిలిస్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. టిబి స్క్రీనింగ్‌లో 15 మందిని పరిశీలించగా , హెపటైటిస్ బి ఽ సి పరీక్షలు 8 మందికి నిర్వహించడం జరిగింది. అదే విధంగా జైలులోని 8 మందిని ఖైదీలకు ఎన్ సి డి స్క్రీనింగ్ పరీక్షించ గా అందులో 1 వ్యక్తికి హైపర్‌టెన్షన్ గా గుర్తించ బడింది. ట్రాన్స్ జెండర్‌ల కోసం జి జి హెచ్ యాదాద్రి భువనగిరి వద్ద మైత్రి








హెల్త్ క్యాంప్ లో 13 మందికి ట్రాన్స్ జెండర్‌లకి స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. హెచ్ఐవి వైరస్ శరీరంలోని రోగనిరోధక శక్తిని తగ్గి స్తుందని , ఎయిడ్స్ అనేది ఆ వ్యాధి యొక్క చివరి దశ అని వివరించారు. అసురక్షిత శృంగారం , కలుషిత రక్తం మార్పిడి , అలాగే వాడిన సూదులను మళ్లీ ఉప యోగించడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని చెప్పారు. సురక్షిత పద్ధతులు పాటించడం , కొత్త సూదులను మాత్రమే వినియోగించడం ద్వారా దీనిని నివారించ వచ్చని సూచించారు. అలాగే ఏఆర్టి చికిత్స ద్వారా హెచ్ఐవి , ఎయిడ్స్ ను నియంత్రణలో ఉంచవచ్చని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో కృషి చేసి యాదాద్రి భువనగిరి జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ (ఏడఎల్) , డాక్టర్ విజయ పటేల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రీతి స్వరూప్ ఫిజియోథెరపిస్ట్ , డాక్టర్ సాగరిక , డాక్టర్ దేవిడ్ , శైలజ సిడిపిఓ , సబ్ జైల్ సూపరింటెండెంట్ నెహ్రూ నాయక్ , డా. నిరోష , డా. నితిష , గాయత్రి ఆప్రోమెట్రిస్ట్ , నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ భాను , ఐసిటిసి సూపర్‌వైజర్ సంపత్ మరియు సిబ్బంది , ఆర్ ఎన్ టి సి పి (టిబి) సిబ్బంది , యు పి హెచ్ సి సిబ్బంది , ఆశా వర్కర్లు , ఏఎన్ఎంలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొప్పోల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.



**నాగార్జున సాగర్ //ప్రజావాణి //ఏప్రిల్ 9:** మండలంలోని కొప్పోలు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ అమెరికా ప్రధాన కార్యదర్శి నాగులవంచ నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు, నాగులవంచ పరశురామ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనంజయ్, సర్పంచులు మారపాక శంకర్,సింగం బాలకృష్ణ, సల్వాది సత్యవతి నగేష్, చెవ్వ రమేష్,మాజీ సర్పంచ్ సల్వాది నగేష్, ఉప సర్పంచ్ ఐతగోని వెంకటేశం,పార్టీ నాయకులు రామగిరి చంద్రశేఖర్ రావు, నాగులవంచ వెంకట శ్రీనివాస్ రావు, సింగం ప్రవీణ్,కామల్ల రాములు, ఐతగోని కృష్ణ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, వల్కి చంటి, కూనూరు సైదిరెడ్డి, నాగులవంచ నాగేశ్వరరావు, జక్కల సైదులు , ఐతరాజ ప్రసాద్, నీరుడు శ్రీను, ఐతరాజు నాగరాజు, పామన గుండ్ల వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,దోటి గణేష్, ఆవుల కృష్ణ, మామిడి నరేష్, ఆవుల కుమార్,బొల్లం నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాకరవాయిలో భూ సర్వేకు శ్రీకారం.

- మంత్రి పొంగులేటి చొరవకు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు.

**తిరుమలాయపాలెం, ప్రజావాణి:**ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ఉన్న వ్యవసాయ భూముల వివాదాలు, ఆర్ఎస్ఆర్ (RSR) రికార్డులు మరియు ఫీల్డ్ స్థాయిలో ఉన్న విస్తీర్ణాల మధ్య తేడాలను సరిచేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, గుండాల లింగయ్య, తవడబోయిన కృష్ణ, మోరపాక నాగయ్య ఇటీవల రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి కాకరవాయి



గ్రామానికి భూ సర్వే బృందాన్ని పంపించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వ్యవసాయ భూములపై సమగ్ర సర్వే చేపట్టనున్నారు. ప్రత్యేకంగా ఈ సర్వే ద్వారా ప్రతి రైతుకి “భూధర్” యూనిక్ ఐడి నెంబర్ కేటాయించబడుతుంది. దీంతో భూములపై స్పష్టమైన హక్కులు నమోదై భవిష్యత్తులో వివాదాలు తగ్గే అవకాశం ఉంది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించి భూ సర్వే బృందాన్ని పంపించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ భూ సర్వే ద్వారా గ్రామంలోని గిరిజనులకు, దళితులకు పెద్ద ఎత్తున ఉపయోగం చేకూరుతుందని, వారి భూమి హక్కులు స్పష్టంగా నమోదై న్యాయం జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజలందరూ భూ సర్వే బృందానికి సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎన్నికల హామీని నెరవేర్చిన దూదియాతండ సర్పంచ్



**చిలుకూరు ఏప్రిల్9(ప్రజావాణి):** మండలంలోని దూదియాతండా గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామంలో ఎవరు మరణించిన వారి దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ లావూరియ రమాదేవి శ్రీనివాస్ హామీని నెరవేర్చారు. గురువారం గ్రామంలో మరణించిన గుగులోతు పకీర, భూక్య జామ భౌతిక దేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్ర సురేష్, మాజీ సర్పంచ్ బానోతు నందలాల్, మాజీ ఎంపీటీసీ కృష్ణ చైతన్య నాయకులు బానోతు వాసు, భూక్యా కృష్ణ, బానోతు నాగేశ్వరావు భూక్య సక్రం వార్డు సభ్యులు గ్రామ పెద్ద లు పాల్గొన్నారు.

# బర్ల దేవదాస్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నీ ఆహ్వాన పత్రాల అందజేత

- రేపు మండల స్థాయి 10 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- ముఖ్య అతిథులుగా హాజరుకావాలని తహసీల్దార్, ఎస్ఐలకు ఆహ్వానం







**చెన్నారావుపేట ఏప్రిల్ 09 (ప్రజావాణి):** మండల కేంద్రంలో క్రీడా సందడి షురూ కానుంది. చెన్నారావుపేట కాలనీకి చెందిన కీర్తిశేషులు, గ్రామ పెద్ద బర్ల దేవదాస్ జ్ఞాపకార్థం వారి కుమారుడు బర్ల శ్రీకాంత్ ఆర్థిక సౌజన్యంతో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన మండల స్థాయి 10 క్రికెట్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధమైంది. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రికలను గురువారం ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అధికారుల కు, ప్రజా ప్రతినిధులకు అందజేశారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ అబిద్ అలీ, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ రాజేష్ రెడ్డి,సర్పంచ్ కంది శ్వేత-కృష్ణచైతన్య రెడ్డిలకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యువజన సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. క్రీడల ద్వారా యువతలో ఐక్యత పెంపొందుతుందని, అధికారుల రాక క్రీడాకారులకు గొప్ప ప్రోత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు. బర్ల దేవదాస్ స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నీని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బర్ల శ్రీకాంత్, ఫ్రెండ్స్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాధు నర్సింగరావు, నర్మెట యాదగిరి, సాధు రాజు, సంఘ అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షులు జెంగిలి రాజేష్, మాజీ అధ్యక్షులు మందుల సాగర్, మాదాసి ప్రవీణ్, నాయకులు నర్మెట సాంబయ్య, ఆకులపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బోనకల్ మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు డిప్యూటీ సీఎం సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మొదట ఈ సైకిళ్ల పంపిణీని బాలికలకే పరిమితం చేయాలని భావించామని, తర్వాత 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురకూ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో మొత్తం 777 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని అన్నారు. విద్యార్థులు బాగా చదివితే సమాజానికి ఉపయోగపడతారని, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని సూచించారు. మానవ వనరుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పేదరికం కారణంగా ఎవరూ విద్యలో వెనుకబడ కూడదని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మాధ్యమంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉండడంతో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు సంపాదించుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. గత ప్రభుత్వాలు విద్యపై దృష్టి పెట్టకుండా ప్రజలను దోచుకున్నాయని విమర్శించారు. సర్వే ప్రకారం అభివృద్ధి సాధ్యమయ్యేది విద్య ద్వారానేనని స్పష్టం అయిందన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాలలో ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నివాసాలు, మైదానాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళ్లు తదితర అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు టై, షూస్, బెల్ట్, యూనిఫామ్ అందజేస్తామని తెలిపారు. వారానికి 3








రోజులు పాలు, 3 రోజులు రాగి జావ అందిస్తామని, నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20 లక్షల విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని ప్రారంభించనున్నామని, ఇందుకు అవసరమైన నిధులు బడ్జెట్‌లో కేటాయించామని తెలిపారు. జూన్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని అన్నారు. విద్య ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చని, అక్షరం గొప్ప ఆయుధమని అన్నారు. సమానత్వ సమాజ నిర్మాణానికి విద్య కీలకమని, అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదివితే ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా మొత్తం 777 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సౌకర్యాలు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు సైకిళ్లు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు బాగా చదివి గ్రామం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ , విద్యా శాఖ, సాంకేతిక విద్య,ఆర్టిఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..

**కోదాడ, ఏప్రిల్ 9/ ప్రజావాణి :**కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ , విద్యా శాఖ, సాంకేతిక విద్య,ఆర్టిఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి . ఈ సందర్భంగా కోదాడ నియోజక వర్గంలో నూతనంగా నిర్మించబోయే ఐ టిఐ కళాశాల,ఏటీసీ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఆర్టిఏ కార్యాలయం తదితర నిర్మాణాలు, స్థలాల కేటాయింపు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.





# పౌష్టికాహార లోపం తో బాధపడే పిల్లలను కోతులగుట్ట ఎన్. ఆర్. సీ కేంద్రాలకు తరలించాలి

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు వి. గాంధీబాబు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్. 9**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి లో ఉన్న ఎన్. ఆర్. సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ వి గాంధీ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను అంగన్వాడీ కార్యకర్తలు వారి పరిధిలో ఉన్న ప్రాంతాలలో గుర్తించి కోతులగుట్ట ఎన్ ఆర్ సీ కేంద్రానికి పంపించాలని ఐ సీ డీ ఎస్ ప్రాజెక్టు ఆఫీసర్, సూపెర్వైసర్ లకు సూచించారు. ఈ కేంద్రం లో పౌష్టికాహార లోపం తో ఉన్న పిల్లలకు మంచి వైద్యం తో పాటు పౌష్టికాహారం అందుతున్నారు. అనంతరం ఎస్. ఎన్. సీ. యు చిన్న పిల్లల యూనిట్ ను కూడా ఆయన పరిశీలించారు. ఈ యూనిట్ లో చిన్న పిల్లలకు అందుతున్న వైద్య సేవలను సూపరింటెండెంట్ డా. మహేష్ బాబును అడిగితెలుసున్నారు. అలాగే ఆసుపత్రి లో మలేరియా తో బాధ పడుతున్న వరామచంద్రపురం మండలం రామాపురం గ్రామానికి చెందిన ఓ చిన్న బాబుకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విశాఖపట్నం పంపించాలని ఇందుకు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ తరుపున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు, ఎస్. ఎన్ సీ యూ వైద్యురాలు డా. ప్రజ్వల, ఐ సీ డీ ఎస్ సీ డీ పీ వో విమల, హెడ్ నర్స్ బి. బొజ్జి, ఎన్ ఆర్ సీ కౌన్సిలర్ కె. రమేష్, ఐ సీ డీ ఎస్ సూపెర్వైసర్ వైద్య సిబ్బంది రాజమణి,రాజేశ్వరి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు






# పుల్లవేణి కొమురయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్




**జమ్మికుంట ఏప్రిల్ 9 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని 10వ వార్డులో స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డితో కలిసి పుల్లవేణి పోచమల్లు పెద్ద అన్న పుల్లవేణి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తూర్పాటి చందన శంకర్ పొనగంటి రాము, పొనగంటి సంపత్, బండ శ్రీనివాస్ సత్యనారాయణ రావు పొనగంటి మల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ



**ఏప్రిల్ 09/ ప్రజావాణి చింతలపాలెం :** చింతలపాలెం మండలంలో అంగన్వాడీ కేంద్రాల డిజిటల్ సేవలను బలోపేతం చేయడానికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు కోదాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ పారిజాతం మరియు చింతలపాలెం సెక్టర్ సూపర్వైజర్ సరిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది అంగన్వాడీ కేంద్రాల్లో ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను సులభతరం చేయడానికి సాంసంగ్ గెలాక్సీ , ఏ జీరో సిక్స్ ఫోన్లను టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, స్మార్ట్ ఫోన్ల వినియోగంతో డేటా నమోదు వేగవంతం కావడంతో పాటు సేవల నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, టీచర్లు పాల్గొన్నారు.

# ప్రజా స్వరాలపై కఠిన చట్టాల ప్రయోగం ఆందోళనకరం

- సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.ఎస్. చక్రవర్తి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఏ) ' ఉప చట్టం' కింద కేసు నమోదు చేసి, నోటీసు జారీ చేయడాన్ని సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.ఎస్. చక్రవర్తి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే స్వరాలను కఠిన చట్టాల కత్తితో భయపెట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి శుభ సూచికలు కావని ఆయన స్పష్టం చేశారు. పేదల పక్షాన నిలబడి, హక్కుల కోసం పోరాడే నాయకులు, ఉద్యమకారులపై కేసులు, నోటీసులు, ఒత్తిడులతో బలహీనుల చేసే ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విభేద స్వరాలు, విమర్శలు, ప్రజా చర్చలు సహజమని, వాటిని అణచివేయాలనే వైఖరి ప్రజాస్వామ్య వ్యవస్థలపైనే అనుమానాలు పెంచుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను లక్ష్యంగా చేసుకోవడం సమాజానికి మేలు చేయదని వ్యాఖ్యానించారు. పోటు రంగారావు వంటి ప్రజా నాయకులపై నమోదైన కేసులను పునర్విమర్శించి, అవసరమైతే ఉపసంహరించుకోవాలని టి.ఎస్. చక్రవర్తి డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడంపై దృష్టి పెట్టడం కంటే, ప్రజలు లేవనెత్తుతున్న అసలు సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని కోరారు. చట్టాలు ప్రజల రక్షణ కోసం ఉండాలి గానీ, ప్రజా స్వరాలను కట్టడి చేయడానికి ఆయుధాలుగా మారకూడదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలు, ఆవేదనలను వినిపించే వేదికలు బలపడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ హక్కులు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజా చర్చలకు తగిన గౌరవం లభించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుందని, సమాజంలో శాంతి, న్యాయం, పరస్పర గౌరవం నిలవాలంటే వ్యవస్థలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని టి.ఎస్. చక్రవర్తి అన్నారు.

# మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి లో ఉదయం పారిశుద్ధ కార్మికులతో సమావేశమైన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఏప్రిల్ 9 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్తపల్లి,రామన్నపల్లి, ధర్మారం లలో పారిశుద్యం పనులు నిర్వహిస్తున్న కార్మికులతో ఉదయం సమావేశమైన మున్సిపల్ చైర్మన్.మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ఎవరికి కేటాయించిన వార్డులో వారు సమయానుకూలంగా తమ తమ పనులు త్వరితగతిన పూర్తిచేసుకోవాలని అలాగే మీయొక్క కౌన్సిలర్ వార్డు ప్రజలతో గౌరవంగా ఉండాలని ఎండాకాలం దృశ్య వార్డులో విధులు నిర్వహిస్తున్న సమయంలో సమయానికి నీరు కానీ నిమ్మరసం కానీ తీసుకోవాలని మీ ఆరోగ్యం విషయంలో మీదే బాధ్యత కాబట్టి మీ కుటుంబానికి మీరే పెద్ద కాబట్టి మీ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండి మీకు ఏదైనా పని విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే చెప్పగలరని తెలిపారు

# పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

- మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09**పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని , మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రోజు భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో అందిస్తున్న మౌలిక వసతులు , బోధన విధానం , ఉపాధ్యాయుల హాజరు , తరగతి గదులను , డార్మెటరీ హాల్ తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారా.. లేదా..అని అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అలాగే భోజన శాలను పరిశీలించి , ఆహారం నాణ్యత , వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రధానంగా నాణ్యతను పరీక్షించి , వంట సామాగ్రి , సరుకులు , బియ్యం తదిత రాలను తనిఖీ చేసి , గడువు తేదీలను సరిచూసు కోవాలన్నారు. పాఠశాలలోని పరిసర ప్రాంతాలు పరిశీలిస్తూ పరిసరాలు , తాగునీరు , మరుగుదొడ్లు , మూత్రశాలలు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే విద్యార్థులలో పాఠ్యాంశాలపై అవగాహన పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిలపాక పోశమ్మ చిత్రపటానికి ఘన నివాళి

- ఉప్పరపల్లి సర్పంచ్‌ను పరామర్శించిన పులి దేవేందర్ ముదిరాజ్




**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (ప్రజావాణి)** :వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత అత్త చిలపాక పోశమ్మ పెద్దకర్మ కార్యక్రమం గురువారం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఉప్పరపల్లి గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామస్తులతో కలిసి పోశమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. చిలపాక కుటుంబం గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. గతంలో ఎంపీటీసీగా, ప్రస్తుతం సర్పంచ్‌గా అనిత – మొగిలి దంపతులు అందిస్తున్న సేవలు మరువలేనివని గుర్తుచేశారు. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, ఇలాంటి కష్టసమయంలో గ్రామ ప్రజలంతా ఆ కుటుంబానికి అండగా నిలిచి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. తర్వాత పోశమ్మ కుమారులు సాంబయ్య, మొగిలి, కట్టయ్యలను ఆయన పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఖాదర్, చిలపాక రవి, మడ్డి నర్సయ్య, వట్టే శ్రీనివాస్ రెడ్డి, చిలపాక యాకయ్య, బొమ్మెర నరేందర్, చిలపాక అనిల్, చిలపాక బాబు, రాజశేఖర్, సుధాకర్, వినయ్, ప్రణయ్, సాంబ రాజ్, మేకల యాకయ్య, రాజు, చంద్రయ్య, వేణు, నర్సన్న, మేకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..... డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- ఎర్రుపాలెంలో 648 విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ
- ఖమ్మం విద్యాశాఖ ఎఫ్.ఆర్.ఎస్. హాజరు లో రాష్ట్రంలో అగ్రస్థానం
- ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం




**మధిర మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 9**విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం., గురువారం ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టి.జి.ఎస్.డబ్ల్యు. రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో కొంతమంది స్నేహితులు, అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించేందుకు ఇచ్చే చిన్న బహుమతిగా అన్నారు. విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, క్రీడా మైదానాలు, ల్యాబ్, లైబ్రరీ వంటి సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజక వర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల వేగంగా నిర్మాణంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుండి అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించనున్నట్లు, వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతులు తమ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఇకపై ఆదా అవుతుందని చెప్పారు. ప్రజాపాలన తర్వాత డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో 5 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించ నున్నట్లు, అదే విధంగా ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లా విద్యాశాఖ ఎఫ్ఆర్ఎస్ హాజరులో విద్యార్థులు, సిబ్బంది పరంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో ఖమ్మం విద్యాశాఖ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టీసన్ నిరవధిక సమ్మెకు బీ ఆర్ యస్ పార్టీ సంఘీభావం



**సంగారెడ్డి జిల్లా జోగిపేట్ ఏప్రిల్ 09 (మన ప్రజావాణి)** తెలంగాణ విద్యుత్ అర్టిసన్ ఎంప్లాస్ జాయింట్ యాక్షన్ కమిటీ నిరవధిక సమ్మె కు సంఘీభావం తెలిపిన BRS పార్టీ రాష్ట్ర నాయకులు మాజీగ్లా విప్ పి. నారాయణ ముదిరాజ్ గారు, దీ=హా నాయకులు చాపల వెంకటేశం, దాసరి దుర్గేశ్, పల్లే వెంకట రమణ, యం.డి. రఫిక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పి. నారాయణ గారు మాట్లాడుతూ రెండు రోజులుగా జరుగుతున్న విద్యుత్తు ఆర్టిసన్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ గారి ఆదేశం మేరకు సంఘీభావం తెలుపుతున్నాం ఉద్యోగుల న్యాయమైన కోరికలు విద్యుత్తు యాజమాన్యం నెరవేర్చే వరకు వీరికి పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు ఉద్యోగుల విద్యార్హతను బట్టి వారికీ కన్వెన్షన్ చేయాలి అని అన్నారు ఈ నిరవధిక సమ్మెలో జోగిపేట డివిజన్ పరిధిలోని అర్టిసన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్య పై వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన సబ్బన్ వెంకట్



**జమ్మికుంట ఏప్రిల్ 9 (ప్రజావాణి):** హుజూరాబాద్ పట్టణంలో వివాదాస్పదం గా మారిన డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తున్న సబ్బన్ వెంకట్ మరో ముఖ్యమైన ముందడుగు వేశారు. ఈ క్రమంలో ప్రముఖ నేత వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సమస్య తీవ్రతను వివరించారు.డంపింగ్ యార్డ్ కారణంగా నేల, భూగర్భ జలాలు కలుషితం కావడం, రైతుల జీవనోపాధి దెబ్బతినడం, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదాలను వెంకట్ స్పష్టంగా తెలియజేశారు. అలాగే ప్రజల్లో పెరుగుతున్న ఆందోళనను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లేందుకు సబ్బన్ వెంకట్ త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. వచ్చే 15 రోజుల్లో సీఎం ను కలిసి ప్రజల సమస్యను నేరుగా వివరించనున్నట్లు చెప్పారునేను ప్రభుత్వానికి వ్యతిరేకం కాదుకానీ ప్రజలకు నష్టం చేసే నిర్ణయాలకు మాత్రం కచ్చితంగా వ్యతిరేకం అంటూ,హుజూరాబాద్ ప్రజల ఆరోగ్యం భవిష్యత్తు నాకు ముఖ్యముఅని స్పష్టం చేశారు ప్రజల ప్రధాన డిమాండ్లు 1, డంపింగ్ యార్డ్ పనులను తక్షణమే నిలిపివేయాలి,2 ప్రస్తుత ప్రణాళికను పూర్తిగా రద్దు చేయాలి. 3 సమగ్ర పర్యావరణ ప్రభావ అంచనా (ఇ ఐ ఏ )నిర్వహించాలి.4 ప్రజా భాగస్వామ్యంతో పారదర్శక నిర్ణయం తీసుకోవాలి. 5 నివాస ప్రాంతాలకు దూరంగా ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక చేయాలన్నారు. ప్రజల సమస్యను తన సమస్యగా భావించి ముందుకు సాగుతున్న సబ్బన్ వెంకట్‌పై స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు

# మంథని పశువైద్యశాలలో డాక్టర్ కొరత.




**మంథని. మన ప్రజావాణి.** మంథని లోని పశు వైద్యశాలలో డాక్టర్ లేక చాలా ఇబ్బందులు అవుతున్నాయని పశువుల డాక్టర్ కోసం వచ్చే ప్రజలు అంటున్నారు ఇక్కడ చాలా రోజుల నుండి డాక్టర్ లేదని కొన్ని సందర్భాలలో సరియైన వైద్యం అందక జంతువులు చనిపోతున్నాయని అంటున్నారు ఇక్కడ ఇన్చార్జి డివిహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ సరిగా రాక కూడా ఇబ్బందులు అవుతున్నాయి అని అంటున్నారు ఇక్కడ వెటర్నరీ అసిస్టెంట్ సల్మా బేగం ఒక్కరే చూస్తున్నారని అంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పశు వైద్యశాలలో డాక్టర్ నియమించాలని కోరుతున్నారు

# చింత చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 9**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం కాగతి గ్రామపంచాయతీ పరిధిలో చింత చెట్లను యథేచ్ఛగా నరికివేస్తుండడం స్థానికులను ఆందోళనకు గురి చేస్తోంది. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.గ్రామ పరిసర ప్రాంతాల్లో దశాబ్దాలుగా పెరిగిన చింత చెట్లు ఇటీవల అనుమతి లేకుండా నరికి తీసుకెళ్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రివేళల్లో చెట్లను నరికివేసి, చెక్కను అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ చర్యల వల్ల గ్రామాల్లో నీడ తగ్గిపోవడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు భంగం కలుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చింత చెట్లు గ్రామీణ జీవనంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, ఇవి కేవలం ఆర్థిక ప్రయోజనాలకే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కూడా కీలకమని నిపుణులు చెబుతున్నారు. చెట్ల నరికివేత కొనసాగితే భవిష్యత్తులో గాలి కాలుష్యం పెరిగి, ఆక్సిజన్ కొరత ఏర్పడే పరిస్థితి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి అక్రమంగా చెట్ల నరికివేతను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాగతి లో దారి సమస్యపై భూ సర్వే



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 9**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం కాకతి గ్రామపంచాయతీ పరిధిలోని యల్లంపల్లి గ్రామంలో దారి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో అందిన ఫిర్యాదు ఆధారంగా మండల రెవెన్యూ శాఖ సిబ్బంది గురువారం భూ సర్వే నిర్వహించారు.మండలం లో ని చారాల గ్రామం కి చెందిన ఉత్తరాది హరిప్రసాద్ ఇటీవల దారి సమస్యపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయగా, దాని విచారణలో భాగంగా ఈ సర్వే చేపట్టినట్లు డిప్యూటీ తహసీల్దార్ దొరస్వామి తెలిపారు. సర్వే సందర్భంగా సంబంధిత భూభాగాన్ని క్షేత్రస్థాయి లో పరిశీలించి, పాత రికార్డులను కూడా తనిఖీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ విఆర్వో కాంతమ్మ, స్థానిక రైతులు మరియు బాధితులు పాల్గొన్నారు. దారి సమస్య కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు వివరించారు.క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం పూర్తి వివరాలను సేకరించి, రికార్డులను సమీక్షించి రైతులకు అనుకూలంగా త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని డిప్యూటీ తహసీల్దార్ హామీ ఇచ్చారు.దారి సమస్య పరిష్కారానికి అధికారులు ముందుకు రావడంతో గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యా ప్రమాణాల పటిష్టతకు విద్యా కమిషన్ సిఫారసులను అమలు చేయాలి...

- బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయకర్త ఎర్ర శివరాజ్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా అడుగంటి పోయాయని , ప్రభుత్వ పాఠశాలల విద్యా పటిష్టతకు వచ్చే విద్యా సంవత్సరం నుంచే తెలంగాణ విద్యా కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక సమన్వయకర్త ఎర్ర శివరాజ్ కోరారు. గురువారం రోజు భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల/ పాఠశాల ఆవరణలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులతో , విద్యార్థులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పాఠశాల విద్యా ప్రమాణాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని ఆయన అన్నారు. పాలకుల నిర్లక్ష్యం , బడ్జెట్ కేటాయింపుల్లో వివక్ష కారణంగా ప్రాథమిక , ఉన్నత విద్యా ప్రమాణాలు దిగజారి పోయాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్రంలో పర్యటించి , ప్రభుత్వ / ప్రైవేటు పాఠశాలు సందర్శించి తయారు చేసిన సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. కొందరు అవగాహన రాహిత్యంతో కమీషన్ సిఫార్సుల పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ విద్యా కమీషన్ సిఫార్సులను పూర్తిగా చదివి , అవగాహన చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు జంపాల అంజయ్య , ఆవుల వినోద్ కుమార్ , ఒగ్గు క్రిస్టోఫర్ , కొడారి వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ...

- ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09** :తేదీ 9 గురువారం 2026 రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ , మైనార్టీ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో జరిగే మహ నీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయడానికి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని , ఈ యొక్క మహనీయుల జయంతి ఉత్సవాలలో ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని మహ నీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఏప్రిల్ 14వ తేదీ నాడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి రోజున భీమ్ ర్యాలీ నిర్వహించడం జరుగు తుందని , ఈ ర్యాలీలో ప్రజలు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయ వలసిందిగా కోరారు. ఏప్రిల్ మాసం మహనీయుల జయంతి మాసం ఈ నెలలో మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ , మహాత్మా జ్యోతిరావు పూలే , డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించు కొని పట్టణంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని , ఈ కార్యక్రమాల్లో మహనీయుల సేవలు , వారు చేసిన పోరాటాల గురించి వచ్చే తరాలకు తెలియడమే కాకుండా వారి మార్గదర్శకం లో నేటి యువత నడవాలని ప్రజలను అవగాహన పరచడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఎండి సుజా వుద్దీన్ , గౌరవాధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా , గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియబాని , కార్యదర్శి సమీ అక్తర్ , మైనార్టీ నాయకులు జావిద్ ఖాద్రి , మొహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పలాస సెగ్మెంట్ లో స్థానిక సమరానికి సమాయత్త మవుతున్న తెలుగు దేశము శ్రేణులు..

- మండలాల వారిగా ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.
- ప్రస్తుతం పంచాయితీలు వారీగా ఎన్నికలకు సిద్ధము చేస్తున్న దేశము నేతలు
- సమరానికి ఎంతటి వారినైనా “ఢీ”కొంటాం దేశము పార్టీ
- నయా ఎత్తుగడలతో పార్టీను ఎన్నికల గెలుపే లక్ష్యంగా కృషి
- చేస్తున్న పార్టీ ముఖ్య నేత యార్లగడ్డ వెంకన్న చౌదరి














**పలాస ప్రజావాణి ప్రతినిధి** :పలాస నియోజక వర్గంలో గత ప్రభుత్వము అధికారము లోకి వచ్చాక ఇక్కడ స్థానిక సంస్థలు ఎన్నికలు ఏక పక్షంగా జరిగాయని తెలుగు దేశము పార్టీ వర్గాలు వెల్లడి చేశాయి.దీంతో మెజార్ట్ స్థానాలు వైసిపి పార్టీ కైవశం చేసుకున్నాయి. అయితే వారి పదవీ కాలం ముగిసింది. ఈ నెల రెండుతో సర్పంచులు పదవీ కాలం ముగిసింది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమా వేశాలు తెలుగు దేశము పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమా వేశాలు జరుగుతున్నాయి. మండల వారీగా ముఖ్యనేతలు తో నిత్యం ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు..ప్రస్తుతము పంచాయితీలు వారీగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమా వేశాలు జరుగుతు న్నాయి .గతములో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేసుకొని పలాస తెలుగు దేశము పార్టీ సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి చేసిన కృషి ఫలితమే పలాస కు ఎమ్మెల్యే గా గౌతు శిరీష గెలిచిందని చెప్పక తప్పదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.అదే పద్ధతిలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమా వేశాలు ఏర్పాటు చేసుకొని ఇక్కడ స్తానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా చేసుకొని కృషి చేస్తున్నారు క్షేత్రస్థాయి వ్యూహాలు, అభివృద్ధి మంత్రంతో పూర్తిస్థాయి వార్డులే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సంపూర్ణ విజయాన్ని కైవసం చేసుకునేందుకు తెలుగుదేశం పార్టీ పక్కా వ్యూహరచనతో సిద్ధమవుతోంది. క్షేత్రస్థాయిలో బూత్ కమిటీల నుండి పార్టీని పటిష్టం చేయడం, మరోవైపు ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష నాయకత్వంలో సాధించిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం అనే ద్వంద్వ వ్యూహంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఉన్నత నాయకత్వం దిశానిర్దేశం చేసింది.


క్షేత్రస్థాయిలో పటిష్ట కార్యాచరణ

గురువారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో క్లస్టర్-1 కన్వీనర్ సవర రాంబాబు మాట్లాడుతూ, గెలుపే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష, సమన్వయకర్త వెంకన్న చౌదరిల మార్గదర్శకత్వంలో ప్రతి వార్డులోనూ పక్కా ప్రణాళిక అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి యూనిట్, బూత్ కన్వీనర్లు తమ పరిధిలోని ఓటర్లతో మమేకమవ్వాలని, ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వ విజయాలను వారికి వివరించాలని సూచించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు మాట్లాడుతూ, “ప్రతి వార్డులోనూ పార్టీ జెండా ఎగరేయడమే మన లక్ష్యం. అధిష్టానం ఆదేశాలను శిరసావహించి, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి” అని కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. పట్టణ కార్యదర్శి సప్ప నవీన్ మాట్లాడుతూ, “నాయకత్వం నిర్దేశించిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడానికి అవసరమైన సమన్వయం చేసి, పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషిస్తాం” అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఏపీ టీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు మాట్లాడుతూ, “రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలను ప్రతి గడపకూ చేరవేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. స్థానిక నాయకత్వం యొక్క కృషికి రాష్ట్ర స్థాయి నుండి సంపూర్ణ సహకారం అందించి, రానున్న ఎన్నికలలో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేస్తాం” అని ధీమా వ్యక్తం చేశారు.కేవలం సంస్థాగత నిర్మాణంపైనే కాకుండా, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ప్రచార అస్త్రాలపై కూడా పార్టీ స్పష్టమైన వైఖరితో ఉంది. రాష్ట్ర టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు మాట్లాడుతూ, “ఈసారి అన్ని వార్డులలోనూ గెలుపొందడమే మన లక్ష్యం. మన ఐక్యత, అభివృద్ధి ముందు ప్రత్యర్థులు నిలవలేరు. నూటికి, నూరు శాతం గెలిచినా ఆశ్చర్యపోనక్కర్లేదు”అని పేర్కొన్నారు.ప్రచారంలో కీలక అంశాలు.. ఎమ్మెల్యే నాయకత్వంలో అభివృద్ధి: “గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి శ్రీమతి గౌతు శిరీష నాయకత్వంలో జరిగింది” అనే వాస్తవాన్ని ప్రజలకు వివరించాలి,లి విశాఖ డివిజన్ విలీనం: దశాబ్దాల నాటి కలను సాకారం చేస్తూ, స్థానిక ప్రాంతాన్ని విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం చారిత్రాత్మక విజయమని, దీని ఘనత ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష, ఎంపీ రామ్మోహన్ నాయుడులకే దక్కుతుందని ప్రచారం చేయాలి,ఐక్యతే మహాబలం: ప్రత్యర్థులను తక్కువ అంచనా వేయకుండా, పూర్తి ఐక్యమత్యంతో ఎన్నికలను ఎదుర్కోవాలని నాయకులు హెచ్చరించారు. ప్రత్యర్థులను తక్కువ అంచనా వేయొద్దని, “చిన్న పాము అయినా సరే, పెద్ద కర్రతో కొట్టాలి” అన్నట్లుగా పూర్తి శక్తితో ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులు హెచ్చరించారు. ఈ ద్వంద్వ వ్యూహంతో---ఒకవైపు పటిష్టమైన క్షేత్రస్థాయి నిర్మాణం, మరోవైపు బలమైన అభివృద్ధి ప్రచారంతో---స్థానిక సంస్థల ఎన్నికలలో సంపూర్ణ విజయం సాధిస్తామని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.ఈ కార్యక్రమంలో వీరితోపాటు పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు గారు, కార్యదర్శి సప్ప నవీన్ గారు, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గాలి కృష్ణారావు గారు, మల్లిపెద్ది చిన్ని గారు, ఇతర ముఖ్య నాయకులు, యూనిట్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి ఇసుక మాఫియా తీవ్ర సమస్యగా మారింది

- 3వ వార్డు సభ్యుడు బండారి ప్రశాంత్





**జమ్మికుంట ఏప్రిల్ 9 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వెంకటేశ్వర్ల పల్లి లో గత మూడు నెలలుగా కొనసాగుతున్న ఇసుక రవాణా గ్రామ ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీస్తోందని ఆయన తెలిపారుపాత కొరపల్లి గ్రామపంచాయతీవెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిందని పేర్కొన్నారు. చెక్‌పోస్ట్ కారణంగా ఇసుక మాఫియా కార్యకలాపాలు గ్రామంలోని అంతర్గత వీధుల వైపు మళ్లి, రోజుకు కనీసం 300కు పైగా ట్రాక్టర్లు అధిక వేగంతో రాకపోకలు సాగిస్తున్నాయని వివరించారు దీంతో గ్రామంలోని రోడ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి దుమ్ము, శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులుపడుతున్నారుప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, మహిళలు రోడ్లపై నడవడం కూడా ప్రమాదకరంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ ట్రాక్టర్ వేగంగా వస్తుందో తెలియని పరిస్థితిలో ప్రమాద భయం నెలకొంది. గతంలో చిన్నపాటి ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారుల నుండి తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



# డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఒక్కరోజు నిరహారదీక్షలో బీఎస్పీ నాయకుల

**జమ్మికుంట ఏప్రిల్ 9 (ప్రజావాణి):** హుజరాబాద్ నియోజక వర్గంలోనీ సిర్సపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం నెలకొల్పుతున్న వేస్ట్ టు ఎనర్జీ పవర్ (డంపింగ్ యార్డ్ ) ప్రాజెక్టును రద్దు చేయాలని అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న 18వ రోజు రిలే నిరాహారదీక్షనుబహుజనసమాజ్.పార్టీబీఎస్పీహుజరాబాద్ అసెంబ్లీ నాయకులు పాల్గొని దీక్షను చేపట్టారుఈ దీక్షను హుజురాబాద్ అధ్యక్షులు మంద సమ్మయ్య సమన్వయకర్తగా వ్యవహరించారుఈ సందర్భంగా బీఎస్పీ జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ మాట్లాడుతూహుజురాబాద్ ప్రాంత ప్రజలకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యాన్ని కానుకగా ఇచ్చి ప్రజా జీవితాన్ని, పాడి పంటలనుప్రకృతి సమతుల్యతను నాశనం చేస్తున్నాయని తెలిపారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఈ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ని రద్దు చేయని పక్షంలో జరిగే తీవ్ర పరిణామాలకుప్రజా ఆందోళనలకు బాధ్యత వహించాలని హెచ్చరించారుమాజీ మంత్రి ఈటల రాజేందర్ ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తామని తెలపడం ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ ప్లాంట్ రద్దు చేసే వారికి పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తానని ముందుకు రావడం, కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్లాంట్ రద్దు చేస్తా అని పేర్కొనడం,కొత్తగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్, సభ్యులు అందరూ ప్లాంట్ రద్దుకై తీర్మానం చేయడాన్ని ఆహ్వానిస్తూనే, ఏప్రిల్ 14 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గనుక ప్లాంటు రద్దు చేయని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలకి కార్యక్రమ ఎజెండా రూపొందిస్తామని నొక్కి చెప్పారు. బీఎస్పీ పార్టీ ఎజెండా ప్రజా ఎజెండా అని,



హుజురాబాద్ ప్రాంత ప్రజల జీవితాలని నాశనం చేసే ఈ కాలుష్య భూతాన్ని తరిమికొట్టే వరకు ఆకలిపక్ష జేఏసీ కమిటీ ఇచ్చే ఏ కార్యక్రమానికైనా బీఎస్పి సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారుఈ దీక్షకు స్థానిక న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపారుబార్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, కార్యవర్గం సభ్యులు, న్యాయవాదులందరూ ముక్తకంఠంతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయని పక్షంలో చట్టవరంగా కోర్టులో న్యాయపోరంటం చేస్తామని న్యాయవాదులు తెలిపారు. బీసీ ఉద్యమకారులు చందుపట్ల జనార్దన్, సందెల వెంకన్న ఈ దీక్షకు మద్దతు తెలిపారురిలే నిరాహార దీక్ష అనంతరం అఖిల పక్ష నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక తహసీల్దార్ కి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పి పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డె సమ్మయ్య, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు గిన్నారపు మహేందర్, హుజురా





బాద్ అసెంబ్లీ ఇంచార్జ్ లు అంబాల ప్రభు, వేల్పుల మల్లేశం, సీనియర్ నాయకులు మారెపల్లి మొగిలయ్య, గరిగే చంద్రయ్య, కండె తిరుపతి,రామ్ శ్రీనివాస్, అచ్యుత్, మల్లయ్య యాదవ్, మంద జగన్, అఖిల పక్ష జేఏసీ కమిటీ సభ్యులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, హన్మంతరావు, తునికి రవి, తునికి సమ్మయ్య, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- ఎం సిపిఐ యు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్.



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (ప్రజావాణి)** మండలంలోని మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎం సిపిఐ యు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

మద్దతు ధర రూ. 2,400 చెల్లించాలి

ప్రస్తుతం మొక్కజొన్న కోతలు ప్రారంభమైన నేపథ్యంలో, రైతులు తమ పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలకు క్వింటాలుకు రూ. 2,400 మద్దతు ధర ఏంఎస్ పి ప్రకటించి, నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేయాలని కోరారు.

గ్రామాల్లోనూ కేంద్రాలు ఏర్పాటు చేయాలి..

రైతులకు రవాణా సౌకర్యం భారంగా మారుతోందని, కేవలం మండల కేంద్రంలోనే కాకుండా ప్రతి గ్రామంలోనూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రమేష్ కోరారు.తద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని, దళారుల చేతిలో మోసపోకుండా ఉంటారని పేర్కొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం

మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు ప్రక్రియను మొదలుపెట్టాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిషుడికి ఘనంగా తిరుప్పావడ సేవ...

- ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి కళ్యాణ మహోత్సవము.
- అంగరంగ వైభవంగా తిరువీధి ఉత్సవ సేవలో ఊరేగిన శ్రీనివాసుడు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09** కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థానం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం రోజు నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి స్వామి వారి నిత్య



కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేద మంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ



వీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామ స్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీవారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్ర దీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# అక్రమ సంబంధం వల్లే హత్య: సి.ఐ. సాయి ప్రసాద్



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 9:** అన్నమయ్య జిల్లాలోని చౌడేపల్లి మండలం బోయకొండ అటవీ ప్రాంతంలో జరిగిన తమిళనాడుకు చెందిన వ్యక్తి హత్య కేసును పోలీసులు ఛేదించారు. అక్రమ సంబంధమే ఈ హత్యకు కారణమని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. సాయి ప్రసాద్ తెలిపారు.వివరాల్లోకి వెళితే, తమిళనాడు వాసి గాంధీ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందగా, మృతుడి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా మృతుడి భార్యతో పాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగినట్లు వెలుగులోకి వచ్చింది.ఈ కేసులో దేవరకొండ నరసింహులు (A1), దేవరకొండ లక్ష్మీపతి (A2), రాసాతి (A3), దేవరకొండ నాగరాజు (A4)లపై కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు సి.ఐ. వెల్లడించారు.

# గర్భిణులకు, బాలింతలకు పాలు గుడ్లు పంపిణీ చేసిన అంగన్వాడి టీచర్ జ్యోతి....

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 09:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని చిన్న గుల్ల గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, పాలు, గుడ్లు, పౌష్టికారాన్ని అంగన్వాడి టీచర్ జ్యోతి పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సునీత మాట్లాడుతూ..... గర్భిణులు పౌష్టికారాన్ని తీసుకోవాలని అన్నారు. పిల్లలకు కొలతల ప్రకారం ఎత్తును బరువును చూడడం జరిగింది అని అన్నారు.అలాగే ప్రతిరోజు మంచి ఆహారాన్ని తినిపిస్తుందమని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గర్భిణులు,బాలింతలు, చిన్నారులుతదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు..



# మక్క రైతుకు దక్కని మద్దతు

- రూ.2400 ఆశ చూపి.. రూ. 1750 కే కొనుగోలు
- కొనుగోలు కేంద్రాలు లేక వ్యాపారుల చెంతకు రైతన్న
- మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే మేలు జరిగింది: సర్పంచ్ గడ్డం రజిత సురేష్

**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (ప్రజావాణి):** ప్రభుత్వ సూచనల మేరకు రబీ సీజన్‌లో ఆశలతో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ప్రస్తుతం నిరాశే ఎదురవుతోంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2,400 కాగా, క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దిగుబడి చేతికొచ్చిన తరుణంలో అమ్ముకునే మార్గం లేక అన్నదాతలు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

క్వింటాకు రూ.650 నష్టం

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభం కాకపోవడంతో, ప్రైవేటు వ్యాపారులు ఇదే అదనుగా రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. బయట మార్కెట్‌లో క్వింటాకు కేవలం



రూ.1,750 మాత్రమే ధర చెల్లిస్తుండటంతో, రైతు ప్రతి క్వింటాపై సుమారు 650 రూపాయల వరకు నష్టపోవాల్సి వస్తోంది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేసీఆర్ హయాంలోనే రైతుకు భరోసా

ఈ సందర్భంగా సూరిపల్లి సర్పంచ్ గడ్డం రజిత సురేష్ మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు.గతంలో పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేవారు. దీనివల్ల రైతుకు మద్దతు ధరపై భరోసా ఉండేదనీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి సగం పంట అమ్ముడుపోయిన తర్వాత కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. అది కూడా అనేక నిబంధనలు పెట్టి కేవలం 25 శాతం పంటను మాత్రమే సేకరిస్తున్నారు.అని ఆమె విమర్శించారు.

తక్షణమే కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని సర్పంచ్ రజిత సురేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# గురుకుల పాఠశాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదల




**మన ప్రజావాణి అన్నమయ్య జిల్లా , ఏప్రిల్ 9 :** కురబలకోట మండలం చేనేత నగర్‌లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టి. రామాంజనేయ రెడ్డి తెలిపారు.ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 12, వ తేది (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కురుబలకోట మండలం అంగళ్లు సమీపంలోని చేనేత నగర్‌లో ఉన్న గురుకుల పాఠశాలలో పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి కనీసం అరగంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని, ఆలస్యాన్ని నివారించాలని సూచించారు.పరీక్షను ప్రశాంతంగా, క్రమశిక్షణతో రాయాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 13 నుంచి అరైవ్- అలైవ్ వారోత్సవాలు...

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్ రామకృష్ణా రావు డిజిపి శివధర్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09:** 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి అరైవ్ – అలైవ్ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో



భాగంగా అరైవ్–అలైవ్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహణపై రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు , రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు , ఎస్పీలు , డీసీపీలతో గురువారం రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. సిఎస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని , అరైవ్ – అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ నియమాలు , రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించ వలసిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ మేరకు డిజిపి మాట్లాడుతూ అధికారులు అరైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి , రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రోడ్డు భద్రత కార్యక్రమాలను జిల్లాలో విజయ వంతం చేయాలని అన్నారు.ఈ14న అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్ భద్రత ప్రతిజ్ఞ ,ఇతర కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు.పోలీస్ శాఖ తరపున అరైవ్–అలైవ్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం , కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్టును పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తే రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన దుబ్బపల్లి సర్పంచ్ ఎ రవె ల్లీ కృష్ణవేణి నరేష్ రావు.

**దుబ్బపల్లి. మన ప్రజావాణి.** మంతిని మండలం దుబ్బ పల్లి గ్రామంలో ఈరోజు దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ చిల్లపల్లి గ్రామ సర్పంచ్ గోప్ సంతోష్ లు ఉపాధి హామీ పనులను ప్రారంభించారు ఉపాధి లేక మహిళలు ఖాళీగా ఉంటే శ్రీధర్ బాబు గారి సహకారంతో డీజీఎం ఫారెస్ట్ ఆఫీసర్ బానోతు కర్ణ గారు ముఖ్య అతిథిగా వచ్చారు అతను మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా దుబ్బపల్లి చిల్లపల్లి గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వందరోజుల ఉపాధి కల్పించబడుతు దానివల్ల వారి ఆదాయం వనరులు పెరుగుతాయి గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం కాకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ సింగరేణి సంస్థ మరియు గ్రామ ప్రజల మధ్య సంబంధాలు మరింత బలోపేతం చేస్తున్నాయి ఈ కార్యక్రమంలో చిల్లపల్లి సర్పంచ్ గోపు సంతోష్ ఎరవెల్లి నరేష్ రావు కార్యదర్శి శ్రావణి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుడుదుల రవి ఉపాధి హామీ పనికి వచ్చిన మహిళలు పాల్గొన్నారు



# రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేత.



**కోదాడ, ఏప్రిల్ 9/ ప్రజావాణి :** రవాణా రంగంపై మోయలేని భారంగా మారినా రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దుచేసి తమను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. గురువారం కోదాడ పట్టణంలో లారీ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లను ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ల పేరిట ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వసూలు చేయడంతో అన్ని వాహనాల యజమానులతో పాటు ముఖ్యంగా లారీ యజమానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. గత ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా అండగా నిలిచామని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, యలమందల నరసయ్య, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్, చంద్రమౌళి, బాబా తదితరులు లారీ యజమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఎస్సీలకు ఇచ్చిన హామీలను

- అమలు చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత.



**కోదాడ, ఏప్రిల్ 9/ ప్రజావాణి** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి గురువారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు కోదాడలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగలు ఎమ్మెల్యేను కలిసి తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్ లో పెట్టిన విధంగా ఎస్సీలకు అంబేద్కర్ ఆభయాసం పథకం కింద 12 లక్షల రూపాయలు అందివ్వాలని, అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ కు 15వేల కోట్ల రూపాయలు కేటాయించి అర్హులైన వారికి సబ్సిడీ రుణాలు అందించాలన్నారు. అసైన్డ్ భూములను అమ్ముకునే విధంగా హక్కు కల్పించడంతోపాటు పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ , రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం,జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి, ఎం ఎస్ ఎఫ్ నాయకులు పిడమర్తి బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# మిలర్ల, కమిషన్ ఏజెంట్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలి.



**కోదాడ, ఏప్రిల్ 9/ ప్రజావాణి :** వరి కోతలు మొదలయ్యాయని, తక్షణమే అంతటా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మిలర్ల, కమీషన్ ఏజెంట్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. రైస్ మిల్లర్లు, కమీషన్ ఏజెంట్లు మద్దతు ధర చెల్లించకుండా తరుగు పేరుతో తూకాన్ని తగ్గిస్తూ రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ దోపిడీని అరికట్టాలంటే తక్షణమే అంతటా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేసారు. అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధుల సమక్షంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులతో ఆర్డీవో తక్షణమే ఒక సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలను తుచ తప్పకుండా పాటించాలని, పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించాలని విజ్ఞప్తి చేసారు. అలా చేయని పక్షంలో మిల్లర్ల, కమీషన్ ఏజెంట్ల దోపిడీకి గురై అమాయక రైతాంగం తీవ్రంగా నష్ట పోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలపై అవగాహన సదస్సు నిర్వహణ.

- 'మీ పిల్లలు మా బాధ్యత".. ప్రధానోపాధ్యాయులు నూకారపు బాబు



**తిరుమలాయపాలెం,ప్రజావాణి, ఏప్రిల్ 9.:** తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూకారపు బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.సదస్సులో భాగంగా గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా ప్రమాణాలు, సౌకర్యాలపై వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ విద్య వంటి సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. "విద్యార్థుల భవిష్యత్తు కోసం మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి పిల్లవాడికి మంచి విద్య అందించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, ఉప సర్పంచ్ చామకూరి రాజ్‌కుమార్, వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొని ప్రభుత్వ విద్యపై ఆసక్తి వ్యక్తం చేశారు.

# విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో సైకో టీచర్

- జిల్లెల్లలో ప్రైవేట్ పాఠశాలలో దారుణం
- 2 తరగతి చదువుతున్న సోఫియా పై ఉపాధ్యాయురాలు రజిత దాడి
- విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టి ఎండలో నిలబెట్టి న వైనం.
- జిల్లెల్ల ప్రైవేట్ పాఠశాలలో దారుణం.
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు.
- ఉపాధ్యాయురాలు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజావాణి** విద్యార్థుల హోం వర్క్ నీటుగా లేదని విచక్షణ రహితంగా ఓ సైకో టీచర్ ప్రవర్తించిన తీరు పై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామంలోని క్రాసింగ్ వద్ద ఉన్న విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 2వతరగతి చదువుతున్న సోఫియా(9) అనే విద్యార్థినిని అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు రజిత హోం వర్క్ నీటుగా లేదని విచక్షణారహితంగా కొట్టినట్లు ఆనవాళ్లు స్పష్టంగా కనబడుతున్నాయి.హోంవర్క్ నీటుగా చేయలేదనే కారణంతో విద్యార్థినిని కట్టెతో తీవ్రంగా కొట్టడంతో ఆమె శరీరంపై దద్దులు వచ్చినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.కొట్టడమే కాదు మందుటెండల్లో బూట్లు విడిచి కాళ్లపై నిలబెట్టినట్లు చెప్తున్నారు.గతంలో కూడా అనేక సార్లు పాఠశాల ఉపాధ్యాయుల కొట్టినట్లు ఆరోపిస్తున్నారు. ఎన్ని సార్లు పిర్యాదు చేసిన యాజమాన్యం పట్టించుకున్న పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొట్టినట్లు ఇటీవలి కాలంలో పాఠశాలల్లో విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, ఉపాధ్యాయుల చేతిలో శారీరక దాడులకు గురవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం బాధాకరమని స్థానికులు పేర్కొంటున్నారు.అదేవిధంగా,ఈ పాఠశాల యాజమాన్యం ఫీజుల విషయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ, ఫీజులు చెల్లించలేదని ఎండలో నిలబెడుతున్నారనే ఆరోపణలు కూడా తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి.ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి, పాఠశాల యాజమాన్యం సంబంధిత ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు,విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### ఉపాధ్యాయురాలు పై చర్యలు తిసుకోవాలి



కేవలం హోంవర్క్ నీటుగా లేదని సాకుతో ఇలా ఇష్టనుసారంగా కట్టే తో కొట్టి ఎండలో నిలబెట్టడం సైకో ల ప్రవర్తించిన తీరు పై మండిపడుతున్నారు.విద్యాధికారులు స్పందించి యాజమాన్యం పై, ఉపాధ్యాయులు పై చట్టపరమైన చర్యలు తిడుకోవాలని కోరారు. లేని పక్షంలో రాస్తారోకలతో జిల్లా ర్యాలీ లు నిర్వహిస్తామని హేచ్చరించారు.

**మంద అనిల్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి**

### అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే దారుణాలు



జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో అధికారులు పర్యవేక్షణ లేక పోవడం వల్లే ఇలాంటి దారుణలకు ఒడిగడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను కొట్టిన తిరుపై అధికారులు విచారణ జరిపి ఉపాధ్యాయురాలు రజిత పై చర్యలు తీసుకోని తల్లి దండ్రులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.

**విద్యార్థి సంఘ నాయకుడు, అంగురి రంజిత్,**

# విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 09:** విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నట్లు జిల్లా విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మహేష్,కన్వీనర్ బుచ్చి రెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ డివిజన్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె విరమణ చేసేది లేదని వారు ప్రభుత్వానికి,యజమాన్యానికి హెచ్చరించారు.విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం యజమాన్యం మొండి వైఖరి విడి ఆర్టిజన్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలన్నారు.విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాల నుంచి వెట్టి చాక్లెట్ చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను ప్రభుత్వం,యజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.కార్మికుందరికీ విద్యుత్ శాఖలో ఒకే సంస్థ ఒకే రూల్స్ ఉంటుంది కానీ మన విద్యుత్ శాఖలో మాత్రం చట్టానికి విరుద్ధంగా రెండు రూల్స్ ప్రైవేటు సెక్టార్ లో ఉన్నటువంటి 1947 బ్రిటిష్ కాలం నాటి చట్టం స్టాండింగ్ ఆర్డర్ అమలు చేసి ఆర్టిజన్ కార్మికులకు అన్యాయం చేశారని వారు తెలిపారు.విద్యుత్ సంస్థలో సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్నది ఆర్టిజన్ కార్మికులు కన్వర్షన్ చేయలేదని,ఇప్పటివరకు ప్రమోషన్ కూడా ఇవ్వకుండా ఆర్టిజన్ కార్మికుల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నరు.తెలంగాణ ఇంక్రిమెంటు,24 గంటల ఇంక్రిమెంట్ గాని అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తూ చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు.కావున విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే రూల్స్ అది ఏపీఎస్ఈబి రూలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలనీ,విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలనీ,కార్మికులందరినీ రెగ్యులర్ చేసి ఒకే రూల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.విద్యుత్ సంస్థల్లో జీఓ నెం.11 ప్రకారం పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలనీ,వెంటనే 2026 పీఆర్సీ అమలు చేయాలన్నారు. నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రమాదాలను లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు విద్యుత్ సంస్థ యజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేసిన వినతులను యాజమాన్యం,ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు,అక్తర్ అలి,బాల్ రాజు,సుబన్,వెంకటయ్య,అశోక్,కిరణ్,సురేష్,దేవమ్మ,వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెలబ్రిటీలు తెరిచిన్రు.... అధికారులు మూసిండ్రు

- వాసవి షాపింగ్ మాల్ బట్ట భయాలు.. అధికారులు సీజ్
- రంగంలోకి దిగిన జిల్లా అధికారుల బృందం.
- రెసిడెన్సి పర్మిషన్తో కమర్షియల్ వ్యాపారాలకు అడ్డా.
- కమర్షియల్ వ్యాపారాలు చేస్తూ రెసిడెన్సి టాక్స్ కడుతున్న వైనం.
- షాపింగ్ మాల్ షిఫ్టింగ్‌కు 15 రోజుల గడువు ఇచ్చిన అధికారులు.








**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** ఈ మధ్యకాలంలో స్టార్ సెలబ్రెటీ అయిన యాంకర్ సుమ,బులి రాజులతో సందడి చేసి వాసవి వస్త్రాలయ షాపింగ్ మాల్ ను ఘనంగా ప్రారంభించుకున్నారు. కానీ షాపింగ్మాల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్యక్రమాల జరగడం తో సెలబ్రిటీలు తెరిచి పోయారు. అధికారులు ముషేషారు. సిరిసిల్ల పట్టణంలోని వాసవి షాపింగ్ మాల్‌పై జిల్లా అధికారులు కీలక చర్యలు చేపట్టారు. రెసిడెన్సీ అనుమతులతో కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, జిల్లా అధికారుల బృందం భవనాన్ని తనిఖీ చేసింది. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించిన అధికారులు భవనాన్ని సీజ్ చేశారు.అదేవిధంగా, ప్రస్తుత భవనంలో కొనసాగుతున్న షాపింగ్ మాల్‌ను అనుమతులున్న వేరే ప్రదేశానికి మార్చుకోవాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు 15 రోజుల గడువు ఇచ్చినట్లు తెలిపారు.నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహించే వారిపై ఇదే తరహా చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు. ఈ చర్యలతో పట్టణంలోని ఇతర అక్రమ నిర్మాణాలు, అనుమతి విరుద్ధ వ్యాపారాల యజమానుల్లో ఆందోళన నెలకొంది.

# చలో గొల్లపలి బహిరంగ సభకు తరలిన ఏదుల బి ఆర్ ఎస్ నాయకులు







**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** గొల్లపల్లి చిర్కపల్లి రిజర్వాయర్ కు విరుద్ధంగా వందరోజులుగా నిరసన తెలుపుతున్న రైతులకు భరోసానిచ్చి సంఘీభావం తెలిపి దీక్ష విరమించమని తెలపడానికి భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఇరిగేషన్ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు కు ఘన స్వాగతం పలకడానికి బయలుదేరిన ఏదుల బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో నరేందర్ వెంకటస్వామి దండు వెంకటస్వామి ప్రవీణ్ కుమార్ రెడ్డి కృపాకర్ రెడ్డి బుచ్చిరెడ్డి బుక్క రాకేష్ పిల్లల నాగరాజు మధుసూదన్ రెడ్డి దండ అశోక్ శ్రీను అబ్దుల్లా సొట్ట కృష్ణయ్య ఉల్లిపాయల శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి కాంతయ్య ముఖేష్ బ్రహ్మీ పిల్లల రాముడు తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీతో సభకు తరలి వెళ్లారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణకు కట్టుబడి ఉన్నాం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క గురువారం ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో రూ. 36 కోట్ల 50 లక్షల వ్యయంతో 4200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, కట్టలేరు ప్రాజెక్టు కాల క్రమేణా కాలువలు దెబ్బతినడం వల్ల రైతులకు నీరు సక్రమంగా చేరడం లేదని, చివరి రైతు వరకు నీరు అందించేందుకు ఆధునీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. కట్టలేరు, వైరా నది, మున్నేరు మూడు నదుల నీటి ప్రవాహాలు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించలేకపోయామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైనే దృష్టి పెట్టి ఈ ప్రాంత సమస్యలను పట్టించు కోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కట్టలేరు కాలువల లైనింగ్ పనులకు 36.50 కోట్లు మంజూరు చేసి చివరి రైతు



వరకు నీరు చేరేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎర్రుపాలెం ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద కూడా సాగు ఉన్నప్పటికీ జోన్-3లో నీరు సరిగ్గా అందడం లేదని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదించినా గత ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసిందన్నారు. సీతారామ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల ప్రాంతం నష్టపోయిందని తెలిపారు. జవహార్ లింక్ కాలువతో గోదావరి నీటిని ఎన్ఎస్పీతో అనుసంధానం చేసామని చెప్పారు. నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కాలువల ఆధునీకరణను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వ్యవసాయ అభివృద్ధితో పాటు పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు డైట్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. ఎర్రుపాలెంను మోడల్



మండలంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాబోయే జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా అమలు చేస్తామని, ఫైన్ రైస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. టెక్నికల్ విద్యను అభివృద్ధి చేయడంతో పాటు ఏటిసి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, పాలు, జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఇరిగేషన్ ఎస్ఇ వాసంతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా దూసుకు పోతున్న దేశము పార్టీ..

- పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమావేతము చేస్తున్న దేశము నేత వెంకన్న చౌదరి టీం
- ప్రతిపక్షం ఆదిశగా అలోచన చేయని వైసిపి పార్టీ..?
- మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు తీరు తెలియక పార్టీ శ్రేణుల్లో ఆందోళన

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ఎంతో పేరు ఉన్న పలాస నియోజక వర్గంలో గతము లో వైసిపి పార్టీ అధికారము లోకి వచ్చింది.. అలాగే అన్ని పంచాయితీలు , మున్సిపాలిటీ పాలిటి లో కూడా వైసిపి పార్టీకు అధికారాన్ని ప్రజలు ఇచ్చారు. రెండేళ్ల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా వైసిపి పార్టీ ఓడిపోయింది. ఆ ఎన్నికల్లో తెలుగుదేశమూ పార్టీ అత్యంత మెజార్టీ తో పలాస లో ప్రజలు గెలిపించారు . గౌతు శిరీషకు భారీ మెజార్టీ తో గెలిపించారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమా వేశాలు తెలుగు పార్టీ చేస్తుంది. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం లో రానున్న స్థానిక సంస్థల



ఎన్నికలకు సంబంధించి మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు అసలు పట్టించుకోవడమే లేదని పలువురు పేర్కొంటున్నారు. పలాస మండలము లోనీ 19 పంచాయితీలు, మందస, వజ్రపు కొత్తూరు మండలంలము అలాగే పలాస మున్సిపాలిటీ లోనీ ప్రజలు తెలుగు దేశము పార్టీ గెలిపించారు. మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు నియోజక వర్గానికి సంబంధము లేని సమస్యలు పరిష్కారం కోసం నిత్యము కృషి చేస్తున్నారని ఇక్కడ ప్రజలు చర్చ జరుగుతుంది. పలాస నియోజకవర్గంలో ప్రజలు బాధ పడుతున్న సమస్యలు ధరలు పెంచి వంటింట్లో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న. గ్యాస్



సిలిండర్ ధర పై మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు మాట కూడా మాట్లాడడం లేదని పలువురు పేర్కొంటున్నారు.. నిత్యాసర సరుకులు ధరలు కూడా భారీగా పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్న ఇలాంటీ సమస్యలు పై మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు మాట్లాడానికి ఎందుకు మౌనంగా ఉన్నారని అర్థం కావడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. పలాస నియోజకవర్గం ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

# పెద్దబావి గ్రామంలో బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం...

- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.
- కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం.
- మండల సేవాదళ్ అధ్యక్షులు జల్తార్ రాజు యాదవ్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పెద్దబావి (చాకంపల్లి) గ్రామానికి నూతనంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు , ఆలేరు యువజన కాంగ్రెస్ నాయకులు , గ్రామ వార్డు సభ్యులు జల్తార్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ ఆలేరు నియోజక వర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య పెద్దబావి (చాకంపల్లి) రైతుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా రైతుల



ఇబ్బందులను తొలగించినందుకు బీర్ల ఆయిలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇల్లు , గృహ జ్యోతి , ఉచిత కరెంట్ , కొత్త రేషన్ కార్డులు , కొనుగోలు కేంద్రాలు ఇలా అనేక సంక్షేమ పథకాలతోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. మా గ్రామంలో ఐకేపీ కేంద్రం లేక రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించారని అన్నారు. ఈ విషయంలో కనీస సంబంధం లేని సర్పంచ్ , బీఆర్ఎస్ నాయకులు తామే కొనుగోలు కేంద్రం సాధించా మంటూ గొప్పలు చెప్పుకోవడం



పాకులాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని , స్థానికంగా ఉన్న గ్రామస్తులకు కూడా తెలుసు అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని , రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న స్థానిక శాసనసభ్యుల నాయకత్వంలో పెద్దబావి చాకంపల్లి ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి మల్లారెడ్డి , పెద్దపైన సిద్దులు యాదవ్ , సత్తిరెడ్డి , చంద్రారెడ్డి , రామ్ , తిరుమలరెడ్డి , యాదిరెడ్డి , జల్తారి శ్రీను , రమేష్ , ప్రశాంత్ యాదవ్ , గ్రామ నాయకులు , రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూల మొక్కలను గ్రామపంచాయతీ కూలీలు తన ఇష్టానుసారంగా

- బతుకమ్మ తల్లిని పేర్చి తంగేడు పూల మొక్కలను తొలగించిన అందున గ్రామపంచాయతీ కార్యదర్శి నీ
- గ్రామస్తులు.సంప్రదించగా నాకు సంబంధం లేకుండా తన ఇష్టానుసారంగా సర్పంచ్ భర్త

**జమ్మికుంట ఏప్రిల్ 9( ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలో ప్రకృతి నిర్మాణాన్ని తొలగించినటువంటి అదనపు నాయకత్వం వివరాల్లోకి వెళితే ప్రకృతి అందాన్నిచ్చే పూల మొక్కలను గ్రామపంచాయతీ కూలీలు తన ఇష్టానుసారంగా పూల మొక్కలను తెలంగాణ బతుకమ్మ తల్లిని పేర్చి తంగేడు పూల మొక్కలను తొలగించిన అందున గ్రామపంచాయతీ కార్యదర్శి నీ గ్రామస్తులు.సంప్రదించగా నాకు సంబంధం లేకుండా తన ఇష్టానుసారంగా సర్పంచ్ భర్త చేస్తున్నాడు అని తెలిపారు ఈ సందర్భంగా ప్రజాపాలన భాగంగా ప్రకృతిని పెంచడం పోయి నాటిన మొక్కలు తొలగించడం జడ్పీహెచ్ఎస్ గవర్నమెంట్ స్కూలు కాంపౌండ్ చుట్టూ ఉన్న చెత్త పొదలు పెంట కుప్పలు తొలగించకుండా కావాలనే ఉద్దేశంతో ఇంటి చుట్టూ ఉన్న గార్డెన్ మొక్కలను తొలగించినట్టుగా







గ్రామస్తులు తెలుపుతున్నారు ప్రకృతి నిర్మాణ అధికారులు బిజిగిరి షరీఫ్ గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షణ చేయాలని పాలకవర్గం కి తెలియకుండా ఇష్టానుసారంగా పనులు చేసే వారిని ప్రభుత్వ జిల్లా అధికారులు మండల అధికారులు గుర్తించి. గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో నడిచే విధంగా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీఓ రాము..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 09:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని చిన్న గుల్ల, కంఠలి గ్రామాలలో గురువారం రోజున ఎంపీఓ రాము ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.. వైకుంఠధామాన్ని, నర్సరీని పరిశీలించారు. వైకుంఠధామాన్ని శు భ్రంగా ఉంచాలని ఎలాంటి ముండ్ల పొదలు గాని, పిచ్చి మొక్కలు గాని ఎలాంటి లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కు పలు సూచనలు చేశారు.. అలాగే నర్సరీ లో నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని అన్నారు.. మొక్కల వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని అన్నారు.. ఎంపీఓ రాము తోపాటు పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరావ్ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**రాయికల్:ఏప్రిల్ 09(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామిగౌడ్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పారాసిటమోల్, వోమషన్, వాంతింగ్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేకువ జాముననే కూలీలు పనులకు రావాలని సూచించారు. తీవ్రమైన వేసవి వేడి కారణంగా శరీరంలో నీరసం, డిహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని సూచించారు. తరచుగా నీరు త్రాగాలని, ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుంపలనర్సారెడ్డి, ఆశవర్కర్ పెరుమాళ్ళ సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, మేట్లు, కూలీలు పాల్గొన్నారు

# జుక్కల్ లో మహిళ సంఘంలో ఆయిల్ మిల్ మరియు స్టిచ్చింగ్ సెంటర్ పరిశీలించిన డిఆర్డిఓ సురేందర్....



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 09:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల గ్రామ మహిళా సంఘం తరపున ఆయిల్ మిల్ మరియు స్టిచ్చింగ్ సెంటర్ను ఇవ్వడం జరిగింది.. కాబట్టి గురువారం రోజున ఆకస్మికంగా డిఆర్డిఓ సురేందర్ తనిఖీలు చేశారు.. ఆయిల్ మిల్లు లో ఉన్న వస్తువులను పరిశీలించారు. అనంతరం మహిళా సంఘం కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అలాగే డిఆర్డి ఓ సురేందర్ యూనిట్లను సందర్శించడం జరిగింది పలు సూచన లు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. ఏపిఎం వందేమాతరం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయ గౌడ్, సి సీ తుకారం, వివోఏ కందేరావు, అధ్యక్షురాలు భూమవ్వ, టైలరింగ్ శిక్షణ మెంబర్స్ శివ, నీల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# నేత్రదాత కీ శే పులవేణి కొమురయ్య సంస్మరణ సభను

- కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి





**జమ్మికుంట ఏప్రిల్ 9 (ప్రజావాణి) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం మోతుకుల గూడెం హనుమండ్ల పల్లెలో నేత్రదాత కీర్తిశేషులు పులవేణి కొమురయ్య (82) సంస్మరణ సభను వారి నివాసంలో నిర్వహించిన కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులందరికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, కీర్తిశేషులు పులవేణి కొమురయ్య 30--3-2026. రోజు కిడ్నీ వ్యాధితో మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారుఈరోజు నేత్రదాత నివాసములో పులవేణి కొమురయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ 7కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి ఆధ్వర్యంలోనిర్వహించినారుఅధ్యక్షులు మచ్చగిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్ నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించి, జ్ఞాపికను కుమారులు చంద్రయ్య, వెంకటేష్. కుమార్తెలు గండు దేవక్క, జిలుక పద్మ భార్య కేతమ్మ , మరియు కుటుంబ సభ్యులకుఅందజేసి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుగర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్ వంగల రమేష్ యోగా సభ్యులందరూపాల్గొనినారు.

# మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**నాగార్జున సాగర్//ప్రజావాణి//ఏప్రిల్ 09 :** గుర్రంపోడు మండలంలోని కోప్పల్ గ్రామానికి చెందిన బొమ్ము చిన్న మల్లేష్ (45) ఇటీవల మరణించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువారం ఆయన కోప్పోల్ గ్రామంలో పర్యటించి, మల్లేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మల్లేష్ భార్య భాగ్యమ్మను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మల్లేష్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, మల్లేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అయితగోని కృష్ణ గౌడ్, యువ నాయకులు ఆవుల కుమార్, మక్కపల్లి సర్పంచ్ శీను, బుడ్డా రెడ్డి గూడెం సర్పంచ్ బాలకృష్ణ మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాతృమూర్తి జ్ఞాపకార్థం మహిళలకు చీరల పంపిణీ

● చెన్నారావుపేట మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి ఉదారత.





**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (ప్రజావాణి):** మాతృప్రేమ వెలకట్టలేనిదని తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సామాజిక సేవ చేయడం ఆత్మసంతృప్తినిస్తుందని చెన్నారావుపేట మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో తన మాతృమూర్తి దివంగత తొగరు విజయ-గోవర్ధన్ రెడ్డిల జ్ఞాపకార్థం మహిళలకు ఆయన ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో మహిళలకు సముచిత గౌరవం లభించాలని, తన తల్లిపై ఉన్న అపారమైన గౌరవంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్న నిరుపేద మహిళలకు అండగా నిలవడమే నిజమైన సేవా గుణమని పేర్కొన్నారు. సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న చెన్నారెడ్డిని మహిళలు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కోశాధికారి గంగిడి కవిత, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో మృతురాలి కుటుంబానికి పెద్ది పరామర్శ



**చెన్నారావుపేట ఏప్రిల్ 09 (ప్రజావాణి):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిల్లపాక అనిత అత్త మొగిలి మాతృమూర్తి చిల్లపాక పోషమ్మ ఇటీవల మృతి చెందగా, గురువారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామంలోని సర్పంచ్ నివాసానికి చేరుకున్న ఆయన, పోషమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోషమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మాజీ సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, మురహరి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అందె వెంకట్రాములు, ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు సీనియర్ నాయకులు ఉడుగుల సాంబయ్య, వట్టే మధుకర్, పెరుమాండ్ల విజేందర్, చెలకలపెల్లి వీరస్వామి, మంద యాకయ్య, ఎండీ షరీఫ్, ఎండీ యాకూబ్, కాసాని కుమార్, చిలపాక బాబు, కుక్కల అశోక్, ఎండీ బందెల్లి, నవీండ్ల పవన్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహరాపూర్ గ్రామంలో సర్పంచ్ కుక్కల సరోజన పర్యటన



**ప్రజావాణి శాయంపేట:** మండలంలోని తహరాపూర్ గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మరియు మొక్కల నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలను తరగతి గదులు, తాగునీరు, టాయిలెట్స్ వంటి మౌలిక వసతులు విద్యార్థులకు కల్పించాలని సూచించారు. పాఠశాల చుట్టూ గోడ (కాంపౌండ్ వాల్) మరమ్మత్తులకు శాంక్షన్ అయిన పనులను పరిశీలించి, దెబ్బతిన్న భాగాలను గుర్తించారు, విద్యార్థుల సంఖ్య గణ నియంగా పడిపోతుందని విద్యార్థుల సంఖ్య పెరిగే విదంగా ప్రత్యేక దృష్టి పెట్టి మన పాఠశాలను కాపాడుకోవాలి అని కోరారు అదేవిధంగా, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహారం నాణ్యత, శుభ్రత మరియు పోషక విలువలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తరువాత తహరాపూర్ గ్రామంలోని మొక్కల నర్సరీని సందర్శించి అక్కడి పనితీరును ముఖ్యంగా తంగేడు మొక్కల పెంపకం విధానంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు తంగేడు మొక్కలను విస్తృతంగా నాటాలని సర్పంచ్ సూచించారు. విత్తనాల నాటడం, , మొక్కల పెంపకం వంటి అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రంజిత్, ప్రాజెక్టు డైరెక్టర్ కుక్కల తిరుపతి, మాజీ సర్పంచ్ రేణుకుంట్ల సదయ్య , గ్రామ కార్యదర్శి అజయ్, బడుగు సునీల్, గాజర్ల శంకర్, నిమ్మల రాజకుమార్ కొమ్ముల మల్లికార్జున్, గోనెలా రాజు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై ఉపాధ్యాయురాలి దాడి.. కేసు నమోదు..

**తంగళ్ళపల్లి ప్రజావాణి ఏప్రిల్ 09** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. హోంవర్క్ చేయలేదన్న కోపంతో ఓ ఉపాధ్యాయురాలు రెండో తరగతి చదువుతున్న విద్యార్థినిపై కర్రతో విచక్షణారహితంగా దాడి చేసింది. పోలీసుల తెలిపిన కథనం ప్రకారం.. జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎండీ గౌస్ ఖాన్ కుమార్తె ఎండీ సోఫియా (9) స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతోంది. కాగా, పాఠశాలలో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయురాలు కుక్కట్ల రజిత, సోఫియా సరిగ్గా రాయడం లేదని హోంవర్క్ పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో విద్యార్థినిని కర్రతో కొట్టడంతో సోఫియా వీపు, నడుము భాగంలో తీవ్రంగా కమీలిన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న విద్యార్థిని తండ్రి గౌస్ ఖాన్ తంగళ్ళపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ స్పందిస్తూ.. ఉపాధ్యాయురాలు కుక్కట్ల రజితపై కేసు నమోదు చేశామని, ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామని వెల్లడించారు. చిన్నారిపై ఉపాధ్యాయురాలు ప్రదర్శించిన తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ సెంట్రల్ ఫోరం డైరీ ఆవిష్కరణ చేసిన డిఆర్డిఓ సురేందర్...



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 09:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్డిఓ సురేందర్ చేతులమీదుగా జుక్కల్ మండల పంచాయతీ కార్యదర్శులకు తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ సెంట్రల్ ఫోరం డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. డి ఆర్డి ఓ సురేందర్ తో పాటు ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రాము జుక్కల్ మండల పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం అసోసియేట్ అధ్యక్షులు డి. శ్రీనివాస్ గౌడ్, మండల పంచాయతీ కార్యదర్శి అధ్యక్షుడు రమేష్ చారి, అశోక్ రాథోడ్, నాగనాథ్, అంజయ్య, వికాస్ రెడ్డి, నవీన్ కుమార్ గౌడ్, రవి, సంతోష్, దామోదర్, సుధాకర్, చారి, అనురాధా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

# తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు

- కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి
- బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు
- జిల్లా కలెక్టర్ అంకిత్
- చైల్డ్ రైట్స్‌పై ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షా ద సమావేశం నిర్వహణ









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 09):** ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, బాలల భద్రతపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు బాలల హక్కులపై సమీక్ష సమావేశం గురువారం రోజు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషనర్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మత్తు పదార్థాల నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం, బాల్య వివాహాల నివారణ, లింగ నిర్ధారణ కేసుల అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి కమిషన్‌కు తెలియజేస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు కీలకమని పేర్కొంటూ పోషకాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా ములకలపల్లి ధర్మన్న నగర్‌లో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం గమనించామని, అటవీ శాఖ అనుమతుల సమస్యల కారణంగా పిల్లలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అవసరమైతే కంటైనర్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్ సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వ్యవసాయ కూలీల పిల్లల సమస్యల పరిష్కారానికి అంతర్రాష్ట్ర స్థాయిలో సమన్వయం అవసరమని తెలిపారు జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో బాలసదన్ ద్వారా పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పిల్లల సమస్యలపై తక్షణ స్పందన అందిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణతలో బాలికలు ముందంజలో ఉన్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల్లో పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 23 తరువాత బడిబాట కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో డ్రాప్ అవుట్‌లపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు . పాఠశాలలు, కళాశాలల పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి హెల్త్ క్యాంపుల ద్వారా కేసులను గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాల నివారణతో పాటు గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గిరిజన అటవీ ప్రాంతాల్లో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా గల్లంతైన పిల్లలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా 2023, 2024, 2025 సంవత్సరాలలో జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహాలు తదితర కేసుల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్‌కు వివరించారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలుడికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కట్టుబడి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు, తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కమిటీ మెంబర్లు కంచికచర్ల వందన గౌడ్, చందన, అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత, వచన్ కుమార్, భరత రాణి, సుమిత్ర దేవి, సాధిక్ భాష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ని స్వర్ణలత లెనినా, ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజేత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● డి సి పి ఓ, డా. సుబ్రమణ్యం.



**యాదమరి ఏప్రిల్ 9 ప్రజావాణి:** చిత్తూరు రూరల్ మండల కేంద్రంలోని తుమ్మింద గ్రామం నందు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు, అలాగే మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు కౌమార గర్భాల నివారణ పై కళాజాత ఆధారిత సాంస్కృతిక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాలు, కౌమార గర్భాల నివారణపై కళాజాత ఆధారిత సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డా. సుబ్రమణ్యం హాజరు కావడం జరిగింది. అనంతరం డి సి పి ఓ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నరమని, చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల బాలికలు వారి చిన్నతనాన్ని చదువును కోల్పోతున్నారని, శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సరిగా లేకపోవడంతో తల్లులుగా మారినప్పుడు వారు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఇది వారి భవిష్యత్తును మాత్రమే కాదు మొత్తం సమాజ పురోగతిని కూడా అడ్డుకుంటుందని తెలిపారు. బాలికలకు 18 ఏళ్లు నిండకమునుపే వివాహాలు జరిపితే ప్రోత్సహించిన వారికి కఠిన చర్యలు తప్పవని అలాగే 18 ఏళ్లలోపు బాలికలకు 21 ఏళ్లలోపు బాలురకు వివాహాలు చేస్తే తల్లిదండ్రులు, పెళ్లి పెద్దలు పురోహితులతో పాటు పెళ్లికి సహకరించిన వారందరికీ రెండేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న బాల్య వివాహల అవగాహన కార్యక్రమాన్ని అందరూ తెలుసుకొని బాలికల భవిష్యత్తుకు అందరూ సహకరించి వారికి విద్యను అందించి ప్రోత్సహించాలని తెలియజేశారు. అనంతరం ఆషా కళాజాత బృందం చే బాల్య వివాహాలు, కౌమార గర్భాధారణ, మాదకద్రవ్యాలు, భృణ హత్యలు, వీటిపై సాంస్కృతిక అవగాహన పాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కలుగజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురేష్, అంగన్వాడి టీచర్ విమల, మహిళా పోలీస్ కోకిల, డ్వాక్రా మహిళలు, అంగన్వాడి ఆయాలు, మరియు కళాబృందం కలకట రెడ్డప్ప, అనంత కుమార్, గుర్రప్ప, సుబ్రహ్మణ్యం, రోశయ్య, గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యం -- విద్యార్థులు, ఉద్యోగులకు అవగాహన

● ఆయుష్ డాక్టర్ గుంతేటి కనకలక్ష్మి..



**తిరుమలాయపాలెం, ప్రజావాణి, ఏప్రిల్ 9:** తిరుమలాయపాలెం మండలంలోని ప్రాథమిక పాఠశాలలో "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక"లో భాగంగా యోగపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, యోగ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి రోజు యోగ చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు చదువులో ఏకాగ్రత పెంచుకోవచ్చని తెలిపారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఇందిరా క్రాంతి పథం సిబ్బంది, గ్రామస్థులకు కూడా యోగ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వైద్యశాల వైద్యాధికారి డా. పి. కనకలక్ష్మి మాట్లాడుతూ యోగ అనేది ఆరోగ్యకర జీవన విధానానికి కీలకమని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగను భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సీలార్ సాహెబ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతరాణి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు, ఆయుష్ ఫార్మసిస్ట్ పి. నరేష్, ఎస్ఎన్‌వో బి. వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# రీడ్స్ సంస్థచే పోషణ పక్షవాడ కార్యక్రమం




**ఐరాల ఏప్రిల్ 9 ప్రజావాణి :** ఐరాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో పోషణ పక్ష వాడ, మరియు ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రీడ్స్ సంస్థ ఫౌండర్, మరియు డైరెక్టర్ థియో స్టీఫన్స్ చే నిర్వహించిన ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐరాల పి. హెచ్. సి మెడికల్ ఆఫీసర్ డా. లక్ష్మీనరసమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల, పాల్గొనడం జరిగింది. అనంతరం పీహెచ్సీ డాక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యం, సరైన పోషకాహారం, నియమిత పరీక్షలు, రక్తహీనత, నివారణ తల్లి మరియు శిశువు ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ఆమె పలు సూచనలు తెలియజేశారు. అనంతరం సిడిపిఓ నిర్మల మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తరచూ ఆరోగ్యంపై పరీక్షలు చేయించుకుంటూ, పౌష్టిక ఆహారం, ఉన్న పదార్థాలు తీసుకోవాలని, పలు జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ థియో స్టీఫెన్ మాట్లాడుతూ కౌమార దశ బాలికలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం హెల్త్ డస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పోషకాహార కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజేంద్ర, మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల గుండె చప్పుడు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ

● గడపగడపకు సిపిఐ పార్టీ కరపత్రాలు



**ఘట్కేసర్ ఏప్రిల్ 9 (ప్రజావాణి):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం ఆర్జీకే కాలనీలో గడప గడపకు సిపిఐ పార్టీ కరపత్రాల ప్రచారం సందర్భంగా మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కల్లూరు జయచంద్ర మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం లో 142 కోట్ల మందికి సమ సమాజ నిర్మాణానికి జరిగే మహా ఉద్యమంలో వేల వీర కిరణాలు తమ ప్రాణాలు పణంగా పెట్టి ప్రజల పక్షం ప్రశ్నించే గొంతుకై దేశ స్వతంత్రం పోరాటంలో గాని ప్రజల చేత ప్రజల కొరకు ప్రజాస్వామ్య పద్ధతులు ఎన్నుకోబడిన ఉన్నప్పుడు లేనప్పుడు 140 కోట్ల మంది పక్షాన గొంతెత్తి నినాదించిన బంధుకులై తిరగబడి చట్టసభలో చేసిన చట్టాలే నేటికీ మనదేశంలో కొనసాగుతున్నాయి, ఉద్యోగ భద్రత, ఆరోగ్యం భద్రత, రిటైర్మెంట్ భద్రత, కార్మికుల యాక్ట్ 44 చట్టాలు రైతులకు భద్రత రైతు గిట్టుబాటు ధరలు కల్పించడంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర దేశంలోనే 142 కోట్ల ప్రజల గుండె చప్పుడు 100 సంవత్సరాలుగా ప్రజల పక్షాణ వేల లక్షల వీర కినోరాలు దోపిడి పాలకులక వర్గాల ను ఎదిరించి ప్రజల పక్షాణ పోరాడుతుందన్నారు. ఈ స్ఫూర్తితో ఇంటింటికి కరపత్రం ద్వారా ప్రజల దగ్గరకు వెళుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు సదాశివ ఈ మురళి బి శ్రీనివాస్ చౌదరి సంకుల అంజి మహేష్ గౌడ్ శ్యామ్ త తదితరులు పాల్గొన్నారు.


# ఢిల్లీ క్యాపిటల్స్‌ను ముంచిన ఐపీఎల్ రూల్..



ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో కేవలం 1 పరుగు తేడాతో ఢిల్లీ ఓడిపోయింది. అయితే, ఈ ఓటమికి కేవలం ఆటగాళ్ల ప్రదర్శన మాత్రమే కాదు, ఐపీఎల్‌లోని ఒక విచిత్రమైన నియమం కూడా కారణమని ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మాజీ క్రికెటర్లు సైతం ఈ నిబంధనపై మండిపడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ 10వ ఓవర్లో ఒక వింత సంఘటన జరిగింది. నితీష్ రాణా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఎల్బీడబ్ల్యూ అప్పీల్ రావడంతో అంపైర్ అవుట్ ఇచ్చాడు. అయితే, ఆ సమయంలో రాణా ఒక పరుగు పూర్తి చేశాడు. కానీ నితీష్ రాణా రివ్యూ తీసుకోగా, బంతి గ్లోవ్స్‌కు తగిలిందని తేలింది. డీఆర్ఎస్‌లో అంపైర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని నాటౌట్ ప్రకటించాడు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. ఐసీసీ నియమం ప్రకారం అంపైర్ అవుట్ అని వేలు ఎత్తగానే ఆ బంతి డెడ్ అయినట్లు లెక్క. దీంతో రాణా తీసిన ఆ ఒక్క పరుగును స్కోరు బోర్డులో చేర్చలేదు. ఒకవేళ ఆ రన్ ఇచ్చి ఉంటే మ్యాచ్ టై అయ్యేది లేదా ఢిల్లీ గెలిచేది. ఈ నిబంధనను మార్చాలని ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నా, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ పట్టించుకోకపోవడం ఇప్పుడు ఢిల్లీకి శాపంగా మారింది. కేవలం రూల్ మాత్రమే కాదు, ఆఖరి ఓవర్లో డేవిడ్ మిల్లర్ తీసుకున్న నిర్ణయం కూడా అందరినీ విస్మయానికి గురిచేసింది. ఢిల్లీ గెలవాలంటే చివరి ఓవర్లో 13 పరుగులు కావాలి. మిల్లర్ అప్పటికే మంచి ఊపులో ఉన్నాడు. చివరి రెండు బంతులకు 2 పరుగులు అవసరమైన దశలో.. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ఐదో బంతిని మిల్లర్ ఆడాడు. కానీ విచిత్రంగా ఆయన పరుగు తీయడానికి నిరాకరించాడు. తనే స్ట్రైకింగ్‌లో ఉండి చివరి బంతికి ఫోర్ లేదా సిక్స్ కొట్టి గెలిపించాలనే అతివిశ్వాసంతో ఆయన పరుగు తీయలేదు. కనీసం ఆ రన్ తీసుంటే స్కోరు సమమయ్యేది. చివరి బంతికి 2 పరుగులు కావాలి. మిల్లర్ కనీసం బంతిని తాకలేకపోయాడు. కనీసం బై రన్ తీసి మ్యాచ్‌ను టై చేద్దామని నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కుల్దీప్ యాదవ్ వేగంగా పరిగెత్తాడు. కానీ వికెట్ కీపర్ జోస్ బట్లర్ అప్రమత్తంగా ఉండి కుల్దీప్‌ను రన్ అవుట్ చేశాడు. దీంతో గెలుపు ముంగిట ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిని చవిచూసింది. 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చివరి వరకు పోరాడినప్పటికీ, అదృష్టం ఢిల్లీ వైపు లేదు. ఈ మ్యాచ్ ఫలితం తర్వాత ఐపీఎల్ నిబంధనలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అంపైర్ తప్పుడు నిర్ణయం వల్ల ఒక పరుగు కోల్పోవడం ఏ రకమైన న్యాయమని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ప్రముఖ స్టాండప్ కమెడియన్ అభిజిత్ గంగూలీ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు.

# తప్పుడు బంతితో అతన్ని డకౌట్ చేశా

### గుజరాత్ టైటాన్స్ స్పిన్ సెన్సేషన్ రషీద్ ఖాన్



గుజరాత్ టైటాన్స్ స్పిన్ సెన్సేషన్, అఫ్ఘాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తిరిగి ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో రషీద్ ఖాన్(3/17) వికెట్లతో గుజరాత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ విన్నర్, ఇన్ ఫామ్ బ్యాటర్ సమీర్ రిజ్వీతో పాటు నితీష్ రాణా, కెప్టెన్ అక్షర్ పటేల్‌లను రషీద్ తన స్పిన్‌తో బోల్తా కొట్టించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.సమీర్ రిజ్వీని క్లీన్ బౌల్డ్ చేసిన విధానం ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. సుదీర్ఘ విరామం తర్వాత మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చడంపై రషీద్ ఖాన్ సంతోషం వ్యక్తం చేశాడు. సమీర్ రిజ్వీని రాంగ్ డెలివరీతో బోల్తా కొట్టించానని చెప్పిన రషీద్.. అక్షర్ పటేల్ వికెట్ కోసం ముందే ప్లాన్ చేశానని వెల్లడించాడు.'ఈ మ్యాచ్ సాగిన విధానం చాలా సంతోషాన్నిచ్చింది. ఈ ఉత్కంఠ పోరులో గెలవడం మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఈ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నాకు చాలా ప్రత్యేకం. గత 7-8 నెలల విరామం తర్వాత రీఎంట్రీ ఇవ్వడం, మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేయడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం నా శరీరం బాగా సహకరిస్తోంది. నా ఆత్మవిశ్వాసం కూడా రెట్టింపు అయ్యింది. సరైన ప్రదేశాల్లో బంతులు వేస్తూ రెండు వైపులా స్పిన్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను.ఈ మ్యాచ్‌లో నా బెస్ట్ వికెట్ సమీర్ రిజ్వీని ఔట్ చేయడమే. చాలా రోజుల తర్వాత నాకు ఇలాంటి వికెట్ దక్కింది. ఒక లెగ్ స్పిన్నర్‌గా.. రాంగ్ డెలివరీ(గూగ్లీ)తో బ్యాటర్‌ను బోల్తా కొట్టించి వికెట్ తీయడం అనేది ఎప్పుడూ గొప్ప అనుభూతే. ఇది నాకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.అక్షర్ పటేల్ వికెట్ కోసం ప్రాక్టీస్‌లోనే ప్లాన్ చేశాను. నేను ఆఖరి ఓవర్ వేస్తున్నప్పుడు అక్షర్ పటేల్ క్రీజులో ఉంటే.. రిస్క్ తీసుకోవాలనుకున్నాను. అతను బౌండరీ బాదినా.. వికెట్ తీయడమే ముఖ్యమని భావించాను. సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బంతిని వేయడంతో అతని వికెట్ దక్కింది. ఇది అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ల్లో ఒకటి. గత నాలుగైదు ఏళ్లుగా గుజరాత్ టైటాన్స్ జట్టు ఇలాంటి క్లోజ్ గేమ్స్‌లో భాగమవుతూనే ఉంది. దాంతో చివర్లో భావోద్వేగాలను అదుపు చేసుకోగలిగాం. ప్రతి బంతిపై ఏకాగ్రత పెట్టడం, మన వంతు వంద శాతం కష్టపడటం, బ్యాటర్ కొట్టడానికి కష్టమయ్యే బంతులు వేయడంపైనే మేం దృష్టి పెట్టాం.

# విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో సైకో టీచర్

- జిల్లెల్లలో ప్రైవేట్ పాఠశాలలో దారుణం
- 2 తరగతి చదువుతున్న సోఫియా పై ఉపాధ్యాయురాలు రజిత దాడి
- విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టి ఎండలో నిలబెట్టి న వైనం.
- జిల్లెల్ల ప్రైవేట్ పాఠశాలలో దారుణం.
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు.
- ఉపాధ్యాయురాలు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజావాణి** విద్యార్థుల హోం వర్క్ నీటుగా లేదని విచక్షణ రహితంగా ఓ సైకో టీచర్ ప్రవర్తించిన తీరు పై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తూన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామంలోని క్రాసింగ్ వద్ద ఉన్న విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 2వతరగతి చదువుతున్న సోఫియా(9) అనే విద్యార్థినిని అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు రజిత హోం వర్క్ నీటుగా లేదని విచక్షణారహితంగా కొట్టినట్లు ఆనవాళు స్పష్టంగా కనబడుతున్నాయి.హోంవర్క్ నీటుగా చేయలేదనే కారణంతో విద్యార్థినిని కట్టెతో తీవ్రంగా కొట్టడంతో ఆమె శరీరంపై దద్దులు వచ్చినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.కొట్టడమే కాదు మండుటెండల్లో బూట్లు విడిచి కాళ్లపై నిలబెట్టినట్లు చెప్తున్నారు.గతంలో కూడా అనేక సార్లు పాఠశాల ఉపాధ్యాయుల కొట్టినట్లు ఆరోపిస్తున్నారు. ఎన్ని సార్లు పిర్యాదు చేసిన యాజమాన్యం పట్టించుకున్న పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొట్టినట్లు ఇటీవలి కాలంలో పాఠశాలల్లో విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, ఉపాధ్యాయుల చేతిలో శారీరక దాడులకు గురవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం బాధాకరమని స్థానికులు పేర్కొంటున్నారు.అదేవిధంగా, ఈ పాఠశాల యాజమాన్యం ఫీజుల విషయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ, ఫీజులు చెల్లించలేదని ఎండలో నిలబెడుతున్నారనే ఆరోపణలు కూడా తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి.ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి, పాఠశాల యాజమాన్యం సంబంధిత ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు,విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### ఉపాధ్యాయురాలు పై చర్యలు తిసుకోవాలి



కేవలం హోంవర్క్ నీటుగా లేదని సాకుతో ఇలా ఇష్టనుసారంగా కట్టే తో కొట్టి ఎండలో నిలబెట్టడం సైకో ల ప్రవర్తించిన తీరు పై మండిపడుతున్నారు.విద్యాధికారులు స్పందించి యాజమాన్యం పై, ఉపాధ్యాయులు పై చట్టపరమైన చర్యలు తిడుకోవాలని కోరారు. లేని పక్షంలో రాస్తారోకలతో జిల్లా ర్యాలీ లు నిర్వహిస్తామని హేచ్చరించారు.

**మంద అనిల్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి**

### అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే దారుణలు



జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో అధికారులు పర్యవేక్షణ లేక పోవడం వల్లే ఇలాంటి దారుణలకు ఒడిగడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను కొట్టిన తిరుపై అధికారులు విచారణ జరిపి ఉపాధ్యాయురాలు రజిత పై చర్యలు తీసుకోని తల్లి దండ్రులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.

**విద్యార్థి సంఘు నాయకుడు, అంగురి రంజిత్,**

# ఐపీఎల్‌లో సరికొత్త రూల్!

సాధారణంగా ఐపీల్ మ్యాచ్‌ల సమయంలో డగౌట్‌లో ఉండే ఆటగాళ్లు పదే పే మైదానంలోకి రావడం చూస్తూనే ఉంటాం. డ్రింక్స్ అందించడానికో, బ్యాట్లు మార్చడానికో, లేదా కోచ్ చెప్పే సమాచారాన్ని చేరవేయడానికో వస్తూ ఉంటారు. అయితే దీని వల్ల మ్యాచ్ సమయం వృథా అవుతుందని గ్రహించిన బీసీసీ సరికొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఇందులో భాగంగా మ్యాచ్ ప్లేయింగ్ కండిషన్స్‌లో మార్పులు చేసింది. బీసీసీఐ తాజాగా ఫ్రాంచైజీలకు పంపిన సమాచారం ప్రకారం... మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇచ్చిన టీమ్ షీట్‌లో చెప్పిన 16 మంది ఆటగాళ్లకు మాత్రమే అంటే 11మంది జట్టు సభ్యులు ఐదుగురు సబ్‌స్టిట్యూట్లకు మాత్రమే మైదానంతో సంబంధం ఉంటుంది. ఈ 16 మందిలో లేని మిగతా స్క్వాడ్ సభ్యులలు ఎవరూ కూడా ఆట జరుగుతున్న సమయంలో మైదానంలోకి అడుగు పెట్టడానికి లేదు. సాధారణం గా రిజర్వ్ ప్లేయర్లు డ్రింక్స్ లేదా సమాచారాన్ని తీసుకెళ్తుంటారు. కానీ కొత్త రూల్స్ ప్రకారం టీమ్ షీట్‌లో లేని ఆటగాళ్లు డ్రింక్స్, బ్యాట్లు లేదా ఎలాంటి సందేశాలు పట్టుకొని రావడానికి లేదు. మ్యాచ్ జరుగుతున్న టైంలో కేవలం ఐదుగురు సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు మాత్రమే మైదానం చుట్టూ తిరగడానికి అనుమతి ఉంటుంది. మిగిలిన వారు కచ్చితంగా డగౌట్‌కే పరిమితం కావాలి. వారు బౌండరీ లైన్, ఎల్ఈడీ అడ్వర్టైజింగ్ బోర్డుల మధ్య తిరగడానికి లేదు. మైదానం లోపల లేదా బౌండరీ పరిసరాల్లో ఉండే సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు కచ్చితంగా టీమ్ ట్రైనింగ్ బిబ్స్ ధరించాలి. ఇది వారి ఆడుతున్న ఆటగాళ్ల నుంచి వేరుగా గుర్తించడానికి సహాయపడుతుంది. ఈ కొత్త మార్పులు ఇప్పటికే ఉన్న మ్యాచ్ ప్లేయింగ్ కండిషన్స్‌లోని క్లాజ్ 11.5.2, 24.1.4లకు అదనంగా చేర్చారు. క్లాజ్ 11.5.2 ప్రకారం వికెట్ పడినప్పుడు లేదా బౌండరీ వద్ద మాత్రమే సమయం వృథా కాకుండా డ్రింక్స్ అందించాలి. అంపైర్ల అనుమతి లేకుండా కూల్స్ డ్రింక్స్ మైదానంలోకి తీసుకురాకూడదు. క్లాజ్ 24.1.4 ప్రకారం మ్యాచ్‌లో ఆడని ఆటగాళ్లు మైదాన ప్రాంతంలో ఉన్నప్పుడు తప్పనిసరిగా బిబ్స్ ధరించాలని స్పష్టం చేస్తుంది. ఈ రూల్ వల్ల జట్ల వ్యూహాలై ప్రభావం పడే అవకాశం ఉంది.

# చెన్నై జట్టును తక్కువ అంచనా వేయలేం



### సన్‌రైజర్స్ స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్

ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే 13 మ్యాచ్‌లు ముగియగా, జట్ల మధ్య పోరు హోరాహోరీగా మారుతోంది. ఈ క్రమంలో ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య బిగ్ ఫైట్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు అందరి ఫోకస్ ఎంఎస్ ధోనీపైనే ఉంది. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ చెన్నై జట్టుపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధోనీ లేకపోవడం సీఎస్‌కే బలాన్ని తగ్గిస్తుందని తాను భావించడం లేదని క్లాసెన్ స్పష్టం చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఐపీఎల్‌లో అద్భుతమైన రికార్డు ఉందని, వారు ఎప్పుడూ పటిష్ఠమైన జట్టుగానే బరిలోకి దిగుతారని హెన్రిచ్ క్లాసెన్ పేర్కొన్నారు. "ధోనీ మైదానంలో లేనంత మాత్రాన ఆ జట్టు బలహీనపడదు. వారి సెటప్‌లో ఉన్న ప్రతి ఆటగాడు ప్రతిభావంతుడే. విదేశీ ఆటగాళ్లతో పాటు స్వదేశీ కుర్రాళ్లు కూడా మ్యాచ్‌ను గెలిపించగలరు" అని క్లాసెన్ అభిప్రాయపడ్డారు. జియోస్టార్ ప్రెస్ రూమ్‌లో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన సీఎస్‌కే జట్టుపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ధోనీ లేకపోవడం వల్ల తమ పని సులభం అవుతుందని తాము అనుకోవడం లేదని ఆయన తెలిపారు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టును మరో కీలక ఆటగాడి రాకతో మరింత బలం పెరిగినట్లయ్యింది. దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ గాయం నుంచి కోలుకుని జట్టుతో చేరబోతున్నాడని క్లాసెన్ వెల్లడించారు. ధోనీలాగే బ్రెవిస్ కూడా ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడటం వల్ల మొదటి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. బ్రెవిస్ మిడిల్ ఆర్డర్‌లో వస్తే చెన్నై బ్యాటింగ్ మరింత బలోపేతం అవుతుందని, అది తమ బౌలర్లకు సవాల్‌గా మారుతుందని క్లాసెన్ చెప్పుకొచ్చారు. క్లాసెన్ తన సొంత దేశపు ఆటగాడైన బ్రెవిస్ సామర్థ్యం గురించి మేనేజ్‌మెంట్‌ను హెచ్చరించారు.చెన్నై జట్టు టాప్ ఆర్డర్ గురించి మాట్లాడుతూ క్లాసెన్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కొత్తగా జట్టులో చేరిన సంజు శామ్సన్ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో పరుగులు చేయలేదు. అయితే ఇలాంటి క్లాస్ ప్లేయర్లు ఎప్పుడైనా ఫామ్ అందుకునే అవకాశం ఉందని, వారు ఫామ్‌లోకి వస్తే ఆపడం చాలా కష్టమని అన్నారు. వారు తమపై జరిగే మ్యాచ్‌లో కూడా ఫెయిల్ కావాలని తాము కోరుకుంటున్నామని, తద్వారా చెన్నైని ఒత్తిడిలోకి నెట్టవచ్చని క్లాసెన్ నవ్వుతూ వ్యాఖ్యానించారు.

# క్వార్టర్స్‌కు ఆయుష్



నింగ్బొ (చైనా) : బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్స్‌లో మూడో రోజు భారత్‌కు నిరాశే ఎదురైంది. రెండో రోజు ఏకపక్ష విజయాలతో ప్రిక్వార్టర్స్ చేరిన సింగిల్స్ షట్లర్లలో యువ సంచలనం ఆయుష్ శెట్టి మినహా మిగిలినవారంతా రెండో రౌండ్‌కే ఇంటిబాట పట్టారు. హెచ్ఎస్ ప్రణయ్, పీవీ సింధు, ఉన్నతి హుడా నిరాశపరిచారు. పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ 20వ ర్యాంకర్ ఆయుష్.. 21-16, 21-12తో తనకంటే మెరుగైన ర్యాంకు (20) కల్గిన చైనీస్ తైపీ షట్లర్ చియు జెన్‌ను ఓడించాడు.భుజం గాయం నుంచి కోలుకుని ఇటీవలే రీఎంట్రీ ఇచ్చిన ప్రణయ్.. 12-21, 19-21తో వెంగ్ హాంగ్ యాంగ్ (చైనా) చేతిలో అపజయం పాలయ్యాడు.రెండుసార్లు ఒలింపిక్ విజేత సింధు.. 18-21, 8-21తో రెండో సీడ్ వాంగ్ జియి (చైనా) జోరు ముందు నిలువలేకపోయింది. ఉన్నతి హుడా 17-21, 9-21తో మియజకి (జపాన్) చేతిలో చిత్తైంది. మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో ధృవ్ కపిల, తనీషా క్రాస్టో జంట 13-21, 14-21తో నాలుగో సీడ్ మలేషియా జోడీ చెంగ్ టాంగ్ జీ, తొ ఈ వీ చేతిలో ఓడింది. మహిళల డబుల్స్‌లో ప్రియా, శృతి కూడా రెండో రౌండ్‌కే నిష్క్రమించారు.

# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఐసిఎలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.





# 'డెకాయిట్'తో కొంచెం రొమాన్స్.. మరి కొంచెం యాక్షన్ : మృణాల్!

వెండితెరపై బంగారు తీగలా కనిపించే హీరోయిన్స్ ను చూస్తూ ప్రేక్షకులు కదలడం మరిచిపోతుంటారు .. ఒక్కోసారి కథను కూడా మరిచిపోతుంటారు. హీరోయిన్స్ గ్లామరస్ గా కనిపించాలనే ఆడియన్స్ కోరుకుంటారు. ఇక పాత్రను బట్టి వాళ్ల నటన కనెక్ట్ కావడం .. కాకపోవడం జరుగుతూ ఉంటుంది. అయితే హీరోయిన్స్ మాత్రం గ్లామరస్ గా కనిపించడం కంటే, కాస్త బరువైన .. లోతైన పాత్రలను చేయడానికే ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలాంటి ఒక డిఫరెంట్ రోల్ తనకి 'డెకాయిట్'లో లభించినందుకు మృణాల్ ఠాకూర్ చాలా మురిసిపోతోంది. అడివి శేష్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, రేపు విడుదలవుతోంది. ఈ సినిమాలో తన పాత్ర చాలా లోతైనదిగా కనిపిస్తుందని ఆమె ఇంటర్వ్యూలలో చెబుతూ వచ్చారు. ఒక పాపకు తల్లిగా తాను కనిపిస్తాననీ, బరువైన ఆ పాత్ర సహజత్వానికి చాలా దగ్గరగా ఉండటం వలన, వెంటనే ఆ పాత్రలో లీనమైపోయేదానినని అన్నారు. ఇక ఈ సినిమాలో రొమాన్స్ తో పాటు యాక్షన్ దృశ్యాలలోను తాను నటించానని చెప్పారు. ఈ రెండింటిలో రొమాన్స్ సీన్స్ లో చేయడమే తనకి కష్టంగా తోచిందని అన్నారు. మృణాల్ ఠాకూర్ లో మంచి నటి ఉందనే విషయాన్ని 'సీతారామం' నిరూపించింది. ఆ సినిమా ఆమెకి సక్సెస్ తో పాటు, మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ తరువాత ఆమె చేసిన సినిమాలేవీ మళ్లీ ఆ స్థాయిలో మాట్లాడుకునేలా చేయలేకపోయాయి. 'ది ఫ్యామిలీ స్టార్' ఆమె అభిమానులను బాగా నిరాశపరిచింది. ఆ తరువాత ఆమె నుంచి వస్తున్న ఈ సినిమా, భారీ హిట్ అందుకోవడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.

# రేణు దేశాయ్‌పై అసభ్యకర కామెంట్..

## గుంటూరు వ్యక్తి అరెస్ట్




నటి రేణు దేశాయ్ సోషల్ మీడియా రీల్‌పై అసభ్యకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్య పోస్ట్ చేసినందుకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ఓ వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై రేణు దేశాయ్ ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు.

చెన్నయ్య రుంజాల అనే వ్యక్తి తన యూట్యూబ్ ఖాతా నుంచి రేణు దేశాయ్ రీల్‌ను చూసి, దానిపై అనుచిత వ్యాఖ్య చేసినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. నిందితుడు గుంటూరులో ఉన్నట్లు తెలుసుకుని, అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో నిందితుడు తన ఫోన్ నుంచే ఆ కామెంట్ పెట్టినట్లు అంగీకరించాడు.

ఆన్‌లైన్‌లో తనపై అసభ్యకరంగా మాట్లాడుతున్న వారిపై, తన వ్యక్తిగత జీవితంలోకి చొరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రేణు దేశాయ్ ఈ నెల ప్రారంభంలో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో విడాకులైనప్పటి నుంచి తాను వేధింపులు ఎదుర్కొంటున్నానని ఆమె గతంలో తెలిపారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అసభ్యకరమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు. అభ్యంతరకరమైన కంటెంట్ పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ నేరాల గురించి 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్




అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది. ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.

---------


# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.




# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ

రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com